వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 15, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




# జాతీయ మెగా లోక్ అదాలత్‌లో జిల్లాలో 1466 కేసుల రాజీ

## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త

జాతీయ మెగా లోక్అదాలత్ లో భాగంగా, భూపాలపల్లి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన రాజీ పడదగిన కేసులను సవ్యంగా పరిష్కరించడం జరిగిందని ఈ క్రమంలో 1466 కేసులు పరిష్కరించడం జరిగిందని ఎస్పీ కిరణ్ కరే అన్నారు.

2వ పేజీలో...



# మత్తుకు బానిసవుతున్న.. యువత

అక్రమార్జన కోసం డ్రగ్స్ గంజాయి విక్రయాలు

వ్యసనపరులుగా మారుతున్న యువగంజాయి డ్రగ్స్ కేసుల్లో యువతే ఎక్కువ శాతం

సరదాగ మొదలు పెడుతూ బానిస అవుతున్న పరిస్థితి

వరంగల్ క్రైం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : చిలికి చిలికి గాలివానగా మారుతుంది వరంగల్ కమీషనరేట్ లోని యువత పరిస్థితి. సరదాగా మొదలు పెట్టిన గంజాయి డ్రగ్స్ వాడకం విక్రయలు యువతను వ్యసన పరులుగా మారుస్తుంది. ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాల్సిన వయసులో యువత పక్కదారి పడుతోంది. గంజాయి గుట్కా డ్రగ్స్ మత్తులో తూలుతూ మత్తుకు బానిసగా మారతోంది. మత్తులో నేరాలకు పాల్పడుతూ బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకుంటోంది. మత్తు కోసం కొందరు గంజాయికి డ్రగ్స్ కు బానిసగా మారుతుంటే, పార్టీల్లో ప్రెజర్ మత్తు అలవాటు ఉన్న స్నేహితుల ప్రోద్బలంతో మరికొందరు అలవాటు పడుతున్నారు.



మొదట సరదా అనిపించినా ఆ మత్తు వ్యసనంగా మార్చి కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తోంది...అధికారుల లోపంకమీషనరేట్ పరిధిలో ప్రభుత్వం నిషేధిత గంజాయి డ్రగ్స్ గుట్కా విచ్చలవిడిగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారని నగర వాసులు ఆరోపిస్తున్నారు. పోలీసు అధికారుల కళ్లుగప్పి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ నగరానికి మత్తు పదార్థాలు వస్తున్నాయని చెబుతున్నారు. క్రయ విక్రయాల్లో పట్టుబడుతున్న వారిలో 80శాతం మంది యువతే ఉండటం వారి కుటుంబాలను కలవరపెడుతోందని వారిస్తున్నారు. ఒడిశా, మహారాష్ట్ర, ఇతర ప్రాంతాల నుంచి నగరానికి రావడం పోలీసుల విఫలమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల చర్యలు ప్రచారానికే పరిమితం కాకుండా ప్రత్యేక బృందాలను

2 లో..




# పేరుకే.. పెద్దాస్పత్రి




2 లో..

ఆస్పత్రిలో వైద్యుల నిరక్ష్యం...

జిల్లా ఆస్పత్రికి వెళితే గర్భిణులకు ఇబ్బందులే..

ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా,జనరేటర్ ఉన్నట్టా లేనట్టా..

అందుబాటులో థైరాడ్, స్కానింగ్,పరీక్షలకు సంబంధించిన అవి ఏమీ ఉండవనే ఆరోపణలు

గోవిందరావుపేట ప్రభాతవార్త

జిల్లా ఆసుపత్రికి వైద్య పరీక్షల కోసం వస్తున్న జిల్లాలో ఉన్న తొమ్మిది మండలాలలో ఉన్న గర్భిణీలకు ఇబ్బందులు తప్పడం లేదు. పెద్ద ఆసుపత్రిలో పడకేసిన వైద్య సేవల విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శనివారం ఉదయం 10 గంటలకు పసర నుండి(102) అంబులెన్స్ లో రాంపూర్ సెంటర్ మూడవ ఆశ వర్కర్ పరిధిలో ఇద్దరు గర్భిణీ స్త్రీలను జిల్లా ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లి, రక్త పరీక్షలు, స్కానింగ్, థైరాడ్, పరీక్షలు చ ే ం ఖ ం చ ా ల ని తీసుకువెళ్లారు. ఆస్పత్రిలో వైద్య అధికారిని చూసి రక్త పరీక్షలు, థైరాయిడ్, స్కానింగ్ రాశారని వెంటనే పరీక్షలు చేయించి స్కానింగ్ రిపోర్ట్ తీసుకొని రావాలని గర్భిణీ స్త్రీలకు సూచించారు.



2వ పేజీలో...





# ఇద్దరు రైతుల.. దుర్మరణం

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన బొలెరో

యూరియా కొరకు వెళుతుండగా ప్రమాదం

శోకసంద్రమైన దుబ్బగూడెం

మృతుల కుటుంబాలకు మాజీ ఎంపి పరామర్శ


గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతులు దుర్మరణం పాలయ్యారు. వారు వెళుతున్న ద్విచక్రవాహనాన్ని ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీకొట్టడంతో ఒకరు అక్కడిక్కడే మృతి చెందగా మరొకతను చికిత్సకై తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. యూరియా కోసం కూపన్ల

# ప్రభుత్వం ఇప్పటికైనా.. కళ్లు తెరవాలి

యూరియా కోసం రైతుల అవస్థలు

యూరియా కోసం స్వయంగా క్యూలైన్‌లో నిల్చున్న మాజీ మంత్రి సత్యవతిరాథోడ్



2వ పేజీలో...

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

రాష్టంలో యూరియా దొరుకక రైతులు గత నెల రోజుల నుండి తీవ్ర అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై

## మత్తుకు బానిస అవుతున్న యువత

(మొదటి పేజీ తరువాయి..)

బలోపేతం చేసి నివారణకు చర్యలు పటిష్టం చేయాలనీ సూచిస్తున్నారు. అధికారుల కొరప్రభుత్వం నిషేధిత గుట్కా గంజాయి డ్రగ్స్ నివారణకు అధికారుల కొరత ఒక కారణం అయితే ఉన్న సిబ్బంది పూర్తి స్థాయిలో పని చేయడం లేదని మరో వాదన వినిపిస్తుంది. పోలీసుల గణాంకాల ప్రకారం కొంతకాలంగా నగరంలో గంజాయి డ్రగ్స్ కేసుల్లో పోలీసులకు అధిక శాతం యువతే ఉంటుందని తెలుస్తుంది. అక్రమార్జనకు అలవాటు పడిన సరఫరా దారులు పలువురు యువత, వృద్ధులు, మహిళలకు డబ్బు ఆశ జూపి వారితో గంజాయి డ్రగ్స్ రవాణా చేయిస్తున్నట్లు ఇటీవల జరిగిన సంఘటనలతో నిర్ధారణ అవుతుంది. ఈ మధ్య కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో, రైల్వే స్టేషన్లో పోలీసులకు చిక్కిన ఘటనలు చూస్తే అర్థం అవుతుంది.ప్రభుత్వం నిషేధిత గుట్కా గంజాయి డ్రగ్స్ నివారణకు అధికారుల చర్యలకు నగర పౌరులు పూర్తి స్థాయిలో చేయూతను ఇవ్వాల్సిన అవసరం ఉందని సామాజిక వేత్తలు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. మత్తుకు యువత బానిస అయితే రాష్ట్రం దేశమే కాకుండా మొదట మన ఇల్లే రోడ్డున పడుతుందని మన ఇల్లే మన రాష్ట్రం దేశమని భావించాలని మేధావులు హెచ్చరిస్తున్నారు.




## జాతీయ మెగా లోక్అదాలత్‌లో జిల్లాలో 1466 కేసుల రాజీ

(మొదటి పేజీ తరువాయి..)

ఐ.పి.సి బి ఎన్ ఎస్ కేసులు - 355, సైబర్ క్రైమ్ - 15,డి.డి ఎంవి యాక్ట్ - 1096మొత్తం 1466 కేసులు పరిష్కారం జరిగాయని వెల్లడించారు.ఈ కేసుల్లో ఇరు వర్గాలను రాజీ కుదిర్చి సమస్యలను సత్వర పరిష్కారం చేయడం జరిగింది. ముఖ్యంగా, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులకు న్యాయం చేయడం లోక్అదాలత్ ప్రధాన ఫలితం. 15 సైబర్ క్రైమ్ కేసులలో రూ. 88000/ మొత్తాన్ని తిరిగి సైబర్ బాధితుల ఖాతాల్లో జమ చేయడానికి సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు ఆర్డర్ కాపీలు పంపించడం జరిగింది. బాధితులకు ఈ సహాయం ఒక పెద్ద ఉపశమనంగా నిలిచింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ లోక్అదాలత్ అనేది క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకునే అద్భుతమైన వేదిక. చిన్న గొడవలు, వివాదాలు కోర్టుల్లో సంవత్సరాల తరబడి నిలవకుండా, ఇరు వర్గాలు రాజీ మార్గం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం సమాజానికి ఎంతో మేలు చేస్తుంది. రాజీ మార్గమే రాజమార్గం అనే భావన ప్రతి ఒక్కరికి ఉండాలి అని అన్నారు. జిల్లాలో జరిగిన ఈ లోక్అదాలత్ లో కృషి చేసిన పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, సైబర్ క్రైమ్ యూనిట్ ను మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.లోక్అదాలత్ వంటి వేదికలు సమాజంలో శాంతి నెలకొల్పడంలో కీలకపాత్ర పోషిస్తాయని, ప్రజలు ఈ అవకాశాలను వినియోగించు కోవాలని ఎస్పీ తెలిపారు.

## పేరుకే జిల్లా పెద్ద ఆస్పత్రి...?

(మొదటి పేజీ తరువాయి..)

వీరితోపాటు వెళ్లిన ఆశ వర్కర్ ఆసుపత్రిలో ఉన్న రక్త పరీక్షల వార్డులలోకి, థైరాయిడ్, స్కానింగ్ తీసే గదులు తాళాలు వేసి ఉన్నాయి. మధ్యాహ్నం సమయం ఒంటిగంట కావస్తుందని, అక్కడ ఉన్న సిబ్బందిని ల్యాబ్, స్కానింగ్ రూములకు తాళాలు వేసి ఉన్నాయి. శనివారం నాడు కరెంటు లేదని, జనరేటర్ పనిచేస్తే లేదని ఆమెతో అనడంతో ఏం చేయాలో అర్థం కానిస్థితిలో ఉంది. అప్పటికే సంధ్య అనే గర్భిణి స్త్రీకి తొమ్మిది నెలలు నిండడంతో ఏం చేయాలని పరిస్థితి అయోమయంగా ఉందని, సంధ్య అనే గర్భిణీ స్త్రీకి శుక్రవారం రాత్రి సమయంలో కడుపులో ఉన్న బేబీ కదిలికలు లేవని, కుటుంబ సభ్యులు స్థానిక గ్రామం పసరలో వైద్య అధికారిని కలిశారు. జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లి పరీక్షలు, స్కానింగ్, చేయించాలని కుటుంబ సభ్యులకు వైద్యాధికారిని తెలియజేశారు. ఆస్పత్రిలో ఉన్న వైద్యులు ఈరోజు చాలా కష్టం, రక్త పరీక్షలు స్కానింగ్ తీయడం కుదరదని ఈనెల 16వ తేదీన రావాలని అనడంతో,ఆస్పత్రిలో ఉన్న పరిస్థితిని చూసి సంధ్య తల్లి వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకువెళ్లామని ఆమె అన్నారు. ములుగు ఏరియా ఆస్పత్రిలో ఉన్న వైద్య విధానాన్ని చూసి, ఇంకో గర్భిణీ స్త్రీ మహమ్మద్ జేనాబీ, మొదటిసారి ములుగు ఏరియా ఆసుపత్రికి రావడంతో, అక్కడ ఉన్న పరిస్థితులను చూసి ఇంకొకసారి ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటేనే భయం అనేది కనబడే లాగా సృష్టించారని, ఆస్పత్రికి వచ్చిన రోగులను, వారి పరిస్థితులను చూసి అక్కడ ఉన్న డ్యూటీ టైం లో ఏఎన్ఎంలు, సిస్టర్స్ సహకరించే విధంగా లేరని, ఇంకో ఒకసారి ఆసుపత్రికి నేను రానే రాను అని ఆమె తల్లితో అన్నారని తల్లి తెలియజేసింది. ఆస్పత్రి సిబ్బంది వైఖరి వలన గర్భిణీ స్త్రీలు వారు పరీక్షలకు ఎక్కడికి వెళ్లాలో తెలియక, ఇబ్బందులకు గురయ్యారని గర్భిణి స్త్రీల తల్లులు అన్నారు. అలాగే పసర నుంచి అంబులెన్స్ వాహనంలో గర్భిణీ స్త్రీలు వారి తల్లులను (102) వాహనంలో రావద్దని, వాహన డ్రైవర్ అనడంతో, గర్భిణి మహిళల తల్లులు డ్రైవర్ని అడగగా మాపై ఉన్నత అధికారుల ఆదేశం మేరకు, మేము గర్భిణీ స్త్రీలను మాత్రమే తీసుకెళ్లామని, అన్నారు.(102) అంబులెన్స్ లో అధికారులు వేరే వారిని ఎవరు కూడా తీసుకెళ్లద్దని సూచనలు జారీ చేశారని డ్రైవర్ తెలిపారని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు ఏర్పాటు చేసిందని, బస్సులో రావాలని, వాహన డ్రైవర్ అంటున్నారని, వాహనంలో వారి తల్లులు వెంట రాకపోవడంతో,తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రభాత వార్త ప్రతినిధి ములుగు ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ ని చరవాణిలో వివరణ కోరగాసూపరింటెంట్ విషయం తెలియపరుస్తూ, హాస్పిటల్ లో కరెంట్ 24 గంటలు, నిరంతరం ఉండేదని, శనివారం విద్యుత్ అధికారులు మరమ్మతులు చేపట్టారని, ఆసుపత్రిలో జనరేటర్ ఎమర్జెన్సీ వార్డుల్లో కి సప్లై ఉందని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ఆస్పత్రిలో విద్యుత్ సరఫరా లేనియెడల, అన్ని వార్డులలోకి జనరేటర్ తో సప్లై ఉండేలా చర్యలు చేపడతామని, శనివారం నాడు గర్భిణీ స్త్రీల పట్ల ల్యాబ్ కు సంబంధించిన పరీక్షలు, స్కానింగ్, థైరాయిడ్ పరీక్షలు ఎందుకు చేయలేదని, వారిపై చర్యలు తీసుకుంటామని ములుగు ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ చరవాణిలో తెలిపారు

## జిల్లాలో ప్రశాంతంగా లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, సెప్టెంబర్14, ప్రభాత వార్త :**

జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్!!బిజిఎన్ఆర్ కళాశాలలో ఇట్టి పరీక్షలు చేపట్టినట్లు అన్నారు.ఉదయం సెషన్ లో చేపట్టిన థియరీ పరీక్షకు 129 మంది అభ్యర్థులకు గాను 128 మంది అభ్యర్థులు హాజరు కాగా, ఒకరు గైర్హాజరు అయినట్లు, మధ్యాహ్నం నిర్వహించిన ప్లాటింగ్ పరీక్షకు 205 మంది అభ్యర్థులకు గాను 202 మంది హాజరుకాగా, ముగ్గురు గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, సిపిఒ ఏ. శ్రీనివాస్ లు చేపట్టారని కలెక్టర్ అన్నారు.

## ఇద్దరు రైతుల దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి..)

పొందేందుకు తమ గ్రామం నుండి వేరే గ్రామానికి వెళుతున్న క్రమంలో జాతీయ రహదారిపై ఈ ప్రమాద ఘటన జరిగింది. యూరియాతో ఇంటికి తిరిగి వస్తారనుకున్నవారు తిరిగిరాని లోకాలకే వెళ్లిపోవడాన్ని జీర్ణించుకోలేని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ విశాద సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని దుబ్బగూడెం శివారు కుదురుతండాకు చెందిన బానోతు లాల్య (77), జోషితండాకు చెందిన దారావత్ వీరన్న(46)లు ఈ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. యూరియా పంపిణీ కొరకు తమ గ్రామానికి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న బొద్దుగొండ రైతువేదిక భవనంలో ఇస్తున్న కూపన్ల కోసం తన ద్విచక్రవాహనంపై (టివిఎస్) ఆదివారం ఉదయమే బయలుదేరిన లాల్య తమ ఇంటి సమీపంలోనే ఉండే దారావత్ వీరన్నతో కలిసి వెళుతున్న క్రమంలో జగన్నాయకులగూడెం సమీపంలోని జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన లాల్య అక్కడికక్కడే మృతి చెందగా వీరన్నకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఈలోగా ప్రమాద సమాచారాన్ని అందుకున్న గూడూరు సిఐ సూర్యప్రకాష్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని గాయాలతో విలవిలలాడుతున్న వీరన్నను వెంటనే తన వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత లాల్య మృతదేహాన్ని కూడా మహబూబాబాద్ పోస్టుమార్టంకు తరలించారు. వీరన్న పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. రైతులిద్దరి మృతితో దుబ్బగూడెం గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది. ఇద్దరి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించి దుబ్బగూడెం తరలించగా అదేరోజు సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. ఇదిలా ఉండగా మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బొలెరో వాహనం డ్రైవర్ చొక్కలింగం (తమిళనాడు రాష్ట్రం తూత్తుకూడి జిల్లా అయ్యనతూరు గ్రామం)పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ సూర్యప్రకాష్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు సందర్శించి ప్రమాద సంఘటన గురించి తెలుసుకున్నారు. ఈ ప్రమాద సంఘటన అధికారులను ఉలికిపాటుకు గురి చేసింది.

### మృతుల కుటుంబాలకు మాజీ ఎంపి పరామర్శ....

రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన దుబ్బగూడెం ప్రాంత రైతులు బానోతు లాల్య, దారావత్ వీరన్నల కుటుంబ సభ్యులను మహబూబాబాద్ మాజీ ఎంపి, బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత పరామర్శించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. రైతుల మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు సిద్ధమైన సమయంలో దుబ్బగూడెం గ్రామానికి చేరుకున్న కవిత రైతుల మృతి పట్ల ఆవేదన వ్యక్తం చేసారు. మృతదేహాలపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వీరి మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఆమె వెంట బిఆర్ఎస్‌పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 4625 కేసులు పరిష్కారం

### పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 4625 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 52 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 4625 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు 712, ఈ పెట్టి కేసులు 775, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు 2972, మైనర్ డ్రైవర్ కేసులు8, సైబర్ కేసులు 158 పరిష్కరించడం ద్వారా 52,11,246 రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు.రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి

(మొదటి పేజీ తరువాయి..)

తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం జిల్లాలోని కురవి మండలం గుండ్రాతిమడుగు పిఎసిఎస్ కేంద్రం వద్ద రైతులతో కలసి స్వయంగా ఆమె క్యూలైన్‌లో నిల్చున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వంపై దున్నపోతు మీద వానపడ్డట్లు ఉందని, ముఖ్యమంత్రికి చీమకుట్టినట్లు లేదని విమర్శించారు. పొలాల్లో ఉండాల్సిన రైతులు యూరియా కోసం రోజుల తరబడి సహకార కేంద్రాల చుట్టూ తిరుగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు ఎన్ని ఎకరాలున్నా కేవలం ఒక్క బస్తా మాత్రమే ఇవ్వడం దారుణమన్నారు. గత ప్రభుత్వ పదేండ్ల పాలనలో ఏ ఒక్క రైతు కూడా రోడ్డెక్కె దుస్థితి ఏర్పడలేదని వారికి అన్ని విధాల సౌకర్యాలు కల్పించామన్నారు. యూరియా కొరత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ముందస్తుగా ఇండెంట్ పెట్టలేదని చెబుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని రామగుండంలో ఉన్న యూరియా తయారీ కర్మాగారానికి మరామత్తులు కూడా చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నుండి ఏనిమిది, బిజెపి నుండి ఏనిమిది ఎంపిలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే వారు ఏ ఒక్కరోజు కూడా పార్లమెంట్‌లో రైతుల గురించి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. కేసీఆర్ పాలనలో రైతును రాజుగా చేయడం కోసం ఆహర్నిశలు వారి ప్రయోజనాల కోసం కృషిచేశారన్నారు. యూరియా కోసం జిల్లాలో వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని జిల్లాలోని గూడూరులో ఇద్దరు రైతులు యూరియా కోసం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో వెనుకనుండి మరో వాహనం ఢీకొట్టడంతో కిందపడగా అందులో ఒకరు అక్కడే మరణించారని మరోకరు మార్గమధ్యలో మరణించారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు సరిపడా యూరియాను అందజేయాలని డిమాండ్ చేశారు.

# గర్జించిన గ్రామ సింహాలు

## కాలనీ వాసులపై వీధి కుక్కల స్వైర విహారం

### 36వ డివిజన్ చింతల్ వీధిలో ఘట





*వరంగల్ క్రైం సెప్టెంబర్ 14 ప్రభాతవా*

వ్తరంగల్ తూర్పు నియోజకవర్గం 36వ డివిజన్ చింతల్ వీధిలో ఒకేరోజు 18 మందిపై వీధి కుక్కలు దాడి చేసాయి. కుక్కల భయానికి ప్రజలు రోడ్డుపై నడవాలంటేనే భయపడుతున్న పరిస్థితులు డివిజన్ ప్రాంతంలో చోటు చేసుకున్నాయి. ఎన్నిసార్లు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు కరిస్తే ప్రభుత్వం హాస్పత్రిలో మందులు సరిగా ఉండడం లేదని అధికారులు ప్రజాప్రతినిధులు ముందు జాగ్రత్తలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఉదయం స్కూల్ పిల్లలను, మార్నింగ్ వాకింగ్ చేసే వ్యక్తులపై దాడులు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారాలకు పనులపై వెళ్ళేటప్పుడు ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. కుక్కలకు వ్యాక్సిన్ లేదా తొలగించడం లాంటి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. స్టడీ టూర్ల పేరుతో ప్రజాప్రతినిధులు, అధికారుల టైం పాస్ చేయడం తప్ప ప్రజలపై చిత్త శుద్ధి లేదని ఎద్దేవ చేస్తున్నారు. లక్షల ప్రజాధనంతో జల్సాలు చేయడం కాదని తక్షణమే నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో రోడ్లపైకి వచ్చి ఆందోళన తప్పదని డివిజన్ ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# నాలుగు దశాబ్దాలుగా మానవ సేవే మాధవ సేవగా రోటరీ క్లబ్ సేవలు

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*


జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 22 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ .అనంతరం వారికి ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ గా భావిస్తా... రోటరీ క్లబ్ స్వచ్ఛంద సంస్థ గత 40ఏండ్లుగా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తువస్తుంది.రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం ఆదర్శనీయం.. నివారించే అందత్వం ప్రపంచంలో సగం భారత దేశం లో ఉంది.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కంటి శస్త్ర చికిత్స కోసం మైక్రో శస్త్ర చికిత్స మిషన్ ను ఏర్పాటు చేయటం జరిగింది,కంటి వైద్యులు కూడా ఉన్నారు ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ఉపయోగించుకోవాలి..రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని రాయికల్ జగిత్యాల లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నాం...ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మంచాల కృష్ణ ,రోటరీ క్లబ్ సభ్యులు చారి,కొత్త



ప్రతాప్,సిరిసిల్ల శ్రీనివాస్,,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, డా.వెంకటేశ్వర్ ,డా.ధీరజ్,డా.విజయ్,కరవత్తుల భూమన్న, ఎన్నాకులఅశోక్,మాజీ వైస్ ఎంపీపీ సురేందర్,కోలగని సత్యం,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్,పాలోజి సత్యం,శేఖర్,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పర్యవేక్షణ లోపంతో కనుమరుగవుతున్న గుట్టలు

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:*





మట్టి అక్రమ రవాణా కు అడ్డూ అదుపూ లేకుండా పోయింది మట్టి కోసం గుట్టలను మాయం చేస్తూ అక్రమ తవ్వకాలతో లక్షల్లో దండుకుంటున్నారు జగిత్యాల మండలం రూరల్ అనంతారం గుట్టకు అధికారుల అనుమతులు లేకుండా ప్రతిరోజూ వేల రూపాయల విలువైన మట్టి రవాణా చేస్తూ ఒక ట్రిప్పుకు 500ల నుంచి రూ.700 వరకు వసూలు చేస్తూ ధనార్జనే ధ్యేయంగా సామాన్యుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారు అధికారుల పర్యవేక్షణ లోపంతో మట్టి అక్రమ రవాణా దారులకు వారి ఆగడాలకు అంతూ లేకుండా పోతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకపోయినా రూ.లక్షల విలువైన మట్టిని తరలిస్తున్నారు అధికారులు మాత్రం తమకు ఫిర్యాదు అందలేదంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు కొన్ని రోజులుగా జగిత్యాల రూరల్ గ్రామాలలో మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. మట్టి అక్రమ తవ్వ కాలు జోరుగా సాగుతున్న ఏ స్థాయిలోనూ పట్టించుకునే నాథుడే కరు వయ్యారు. దీంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుండడంతో మట్టి రవాణా వ్యాపారం వైపు ఇటీవల చాలా మంది మక్కువ చూపుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో గుట్టలు కనుమరుగ అవ్వక ముందే తగిన చర్యలు చేపట్టి అక్రమ గుట్ట తవ్వ కాలు మట్టి రవాణాను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు

# నేరాలు-దారుణాలు

## స్వాతంత్ర్య సమరయోధుడు అచ్చయ్య మృతి

*బయ్యారం,సెప్టెంబర్14,ప్రభాతవార్త:*

బయ్యారం మండలానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు చెన్నబోయిన అచ్చయ్య(99)అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. 1956కు ముందు బయ్యారం, గార్ల మండలాల్లో రజాకార్లపై పోరాటం సాగించి రజాకార్ల గుండెల్లో గుబులు పుట్టించిన యోధుడిగా పేరుపొందారు. అచ్చయ్య భౌతిక దేహాన్ని సందర్శించి పలువురు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సంతాపాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రముఖ వైద్యులు పండరీనాథ్ మృతి

### -నివాళులు అర్పించిన మాజీమంత్రి

*మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్14,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ ప్రముఖ వైద్యులు



పండరీనాథ్ మరణించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి సత్యవతిరాథోడ్ ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆమె వెంట బిఆర్ఎస్ నాయకులు బొడ శ్రీనునాయక్, ఆకుల నారాయణ, ఆకుల నవీన్, వెంకన్న, ప్రకాష్, రమేష్(అద్దాల) తదితరులు ఉన్నారు.

## అస్తవ్యస్తంగా రోడ్ల నిర్మాణ పనులు

*కొత్తగూడ సెప్టెంబర్ 14 ప్రభాత వార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మారుమూల ఏజెన్సీ ప్రాంతం ను అభివృద్ధి పదం లో నడిపించాలని సంకల్పించి, సీ సీ , బీటి, రోడ్లను మంజూరు చేయగా, ఆ పనులను దక్కించు కున్న మండలానికి చెందిన గిరిజనేతర కాంట్రాక్టర్లు అట్టి పనులను తీవ్ర నిర్లక్షంగా చేయించడమే కాకుండా నాణ్యత ప్రమానాలు పాటించ కుండా ఇష్టారాజ్యాంగ నాసి రకం పనులను చేపిస్తూ ప్రభ్నుత్వ ఆశించిన అభివృద్ధి కి ఆటంకం కల్గిస్తున్నారని మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను నిరక్ష ్యల్ల చేస్తున్న కాంట్రాక్టర్ల అదీనంలో ఉన్న పనులను తక్షణమే నాణ్యత ప్రమానాలు పాటించి ప్రజలకు త్వరగా వినియోగం లోనికి వచ్చే విధంగా పని చేసే గుత్తేదారులకు పనులను అప్పచెప్పే విధంగా జిల్లా కలెక్టర్ గారు చొరవ చూపాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడందెబ్బ మండల అధ్యక్షుడు ఈక విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. కార్యక్రమం లో సిద్దబోయిన సంజీవ, అలెం జంపయ్య, వజ్జ రవి, సిద్దబోయిన లక్షీ ృ నారాయణ పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయదలచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ..

**గతంలో ఎన్నడూ లేని విధంగా రెండు సంవత్సరాల కాలం ముగియకముందే ప్రజలనుండి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే.. బిఆర్ ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్**






**కాటారం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త** కాటారం మండ కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ నందు, రాష్ట్ర బారసా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాను సారం, మంథని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ దిశా నిర్దేశంలో, కాటారం మండల స్థాయి, మరియు గ్రామస్థాయి, కార్యకర్తల నుండి స్థానిక సంస్థలలో పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి మండల ఇన్చార్జ్ జోడు శ్రీనివాస్ అధ్యక్షతన దరఖాస్తులు స్వీకరించడమైనట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బారాస యువ నాయకులు రాకేష్ మాట్లాడుతూ.. నియోజక వర్గంలో నుండి ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాల కాలం పూర్తి అయినప్పటికీ రాష్ట్ర మంత్రిగా ఉన్నటు వంటి దుద్దిల్ల శ్రీధర్ ప్రజలకు, వ్యాపారస్తులకు ఈప్రాంత నిరుద్యోగులకు, ఉపయోగపడే ఒక్క పెద్ద పని ఏది ఇప్పటివరకు తలపెట్టలేదని, నిరుద్యోగులకు అవసరమైన ఒక ఇండస్ట్రీ ని కూడా ఇక్కడ స్థాపించలేని దుస్థితిలో శ్రీధర్ బాబు ఉన్నాడని, గెలిచిన సంవత్సరం లోపే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసి చూపిస్తానని బూటకపు హామీలిచ్చిన దుద్దిళ్ల శ్రీధర్, ఇప్పటివరకు చిన్న కాలేశ్వరం ప్రాజెక్టులో, గారేపల్లి పంప్ హౌస్ లో భూములు కోల్పోయిన మరియు ఇతర గ్రామాలలో పైప్ లైన్లకు భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఎక్స్ గ్రేషియా కూడా ఇప్పటివరకు ఇప్పించలేక పోతున్నాడని, ఇది ఐటీ మినిస్టర్ చేతగాని తనానికి నిదర్శనం అని, ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే పుట్టమదన్న గారి నాయకత్వాన్ని బలపరిచే విధంగా కార్యకర్తలు పనిచేసి గ్రామస్థాయిలో పూర్తి వ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసి బిఆర్ఎస్ నాయకులను ఎన్నుకోవాలని మంథని నియోజకవర్గంలో వచ్చే శాసనసభ ఎలక్షన్ లో పుట్ట మదన్ననే మళ్ళీ గెలిపించు కోవాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మండల ఇన్చార్జి జోడు శ్రీనివాస్ మాట్లా డుతూ... ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు పాటించాల్సిన నియమ నిబంధనలు మరియు పోల్ మేనేజ్మెంట్, బూత్ ఏజెంట్లను నియ మించడం, తదితర విషయాల పైన దిశ నిర్దేశం చేశారు. అలాగే భవిష్యత్తులో స్థానిక ఎలక్షన్లకు ముందే బారాస కార్యకర్తలు అందరికీ గ్రామ గ్రామాన శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలియపరిచారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నడు లేనివిధంగా ప్రజల నుండి తీవ్రస్థాయిలో వ్యతిరేకతను మూట గట్టుకుందని ఎద్దేవా చేసినారు. మరియు మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్ మాజీ సర్పంచ్ ఊర వెంకటేశ్వరరావు, మరియు ఎస్సీ సెల్ నాయకులు పంతకాని సదవలి మాట్లా డుతూ.. కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బూటకపు 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయ నందున, పథకాలు అందుకునే విషయంలో ప్రజలను చైతన్య పరిచి, ప్రజలకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందాలంటే ప్రతిపక్ష నాయకులు, ప్రశ్నించే వారన్నారు ఉండాలని, ప్రశ్నించే వారు ఉంటేనే ప్రజలకు ప్రతి ఫలాలు అందుతాయని, తెలియ పరచి గ్రామ గ్రామాన బిఆర్ఎస్ కార్యకర్తలను, నాయకు లను బలపరిచి గెలిపించుకుని, అధికార పార్టీని కోలుకోలేని విధంగా బిఆర్ఎస్ గెలుపుతో, వారికి గట్టి గుణపాఠం చెప్పాలని తెలిపారు. సమావేశంలో జక్కు రాకేష్, జోడు శ్రీనివాస్, కుదుదుల రాజబప్పు, వూర వెంకటేశ్వరరావు, పంతకాని సదువలి, తోట జనార్ధన్, బాసాని రవి, బండం రాజమని, పొట్ల ఎల్లయ్య, కొండగొర్ల వెంకటస్వామి, ఎండి మన్వర్ పాషా, ఉప్పు సంతోష్, జక్కు శ్రావణ్ కుమార్, ముల్కలపల్లి శ్రీలక్ష్మి మ్ర చౌదరి, జాడి శ్రీశైలం, కాటారపు రాజమోళి, తొంబర్ల వెంకటరమణ, తైనేని సతీష్, కొండగోర్ల రవి, ఆతుకూరి బాలరాజు, చిట్యాల సమ్మయ్య, పెద్ది లక్మయ్య, పాగే సమ్మయ్య, గంట శ్రావణ్, మెడిగడ్డ దుర్గారావు, చాకినాల ప్రశాంత్, పొట్ట బానయ్య, మంథని సమ్మయ్య, తూటీ మనోహర్, బండం ప్రమోద్, గాజుల విక్రమ్, జాగిరి మహేష్, ఇప్ప నాగరాజు, కందికొండ రాజు, జిల్లెల శంకర్, ఆకుదారి భాస్కర్, శ్యామ్ సుందర్, కోట రమేష్, మనెం రాజాబాపు, చల్ల శేఖర్, రత్న రమేష్ రెడ్డి, కటుకు శ్రీనివాస్, మొండయ్య, లక్మయ్య, కూర స్వామి, ఆడేపు రమేష్, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా గండ్రకోట కుమార్



**ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** అక్టోబర్ 2, 2025 దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాల అధ్యక్షుడిగా గండ్రకొండ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఆదివారం ఉదయం ములుగు బొడ్రాయి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కమిటీ సభ్యుల ఎన్నిక జరిగింది గత 24 సంవత్స రాలుగా ములుగు జిల్లా కేంద్రంలో విజయదశమి పర్వదినం సందర్భంగా నిర్వహిస్తున్న రావణా సుర వధ .. కార్యక్రమం ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 2న నిర్వహిస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కమిటీకి ఉపాధ్యక్షులుగా రాస మల్ల శివాజీ, ఒడ రాజు గౌడ్, గాధం దేవేందర్, ఆబ్బు నరేందర్ రెడ్డి మారబోయిన సంపత్ అనుముల సురేష్. ,, గుండెబోయిన రమేష్, ఎలుకతుర్తి శ్రీహరి లు ఎన్నికగాక ప్రధాన కార్యదర్శిగా గండె రాజు, కార్యదర్శులు గా లకావత్ రాజు కుమార్, జరుపుల పవన్, నూనె శ్రీనాథ్ సహాయ కార్యదర్శిగా ర్నాయచు నాగరాజు, బైకానీ రాజశేఖర్. కుక్కల నాగరాజు ఎన్నిక కాగా ఈ కార్య క్రమానికి కన్వీనర్ గా పాద్య కుమార్. కోశాధికారిగా మాదరి జనార్ధన్ సహకోశాధి కారిగా పాద్య చంటి. కార్యవర్గ సభ్యులుగా మేడుదుల మమన్, భూమా నరేష్, బోనాల శ్రీనాథ్, లావుడియా రమేష్ , ,శీలమంతుల నరసింహ చారి ,కోడిపాక మహేందర్, తమ్మిశెట్టి అరుణ్ , దేవనూరి జయప్రకాష్ ఎన్నికయ్యారు మీడియా ఇన్చార్జిగా గుగ్గిళ్ళ సృజన్ ను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా సంస్కృతి సాంప్రదాయాల మేల వింపుతో ఘనంగా నిర్వహిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా ఔత్సాహికులు కమిటీ నీ సంప్రదించాలని గండ్రకోట కుమార్ కోరారు.

## రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలి

**చిట్యాల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త** ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మైల నరసింహ అన్నారు. ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు పీక వెంకన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాపక్షం మండల కార్యాల కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ పక్షం రోజులు రక్తదాన శిబిరాలు, దివ్యాంగుల ప్రతిభను గుర్తించి వారికి సన్మానం చేయాలని, ప్రతి బూత్ లో మొక్కలు నాటలని, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పున్న విష్ణు, ఆకుల వెంకన్న, గోపాల్ రెడ్డి, వరికుప్పల నరసింహ, అశోక్, నరేంద్ర చారి, కోటేష్, సాయికిరణ్, మహేష్ తదితరులు ఉన్నారు.






## ములుగు జిల్లా సమగ్ర స్వరూపం పుస్తక ప్రచురణ పుస్తకానికి వ్యాసాలు పంపండి

**తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రకటన**

**ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** తెలంగాణా సారస్వత పరిషద్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా సమగ్ర స్వరూపం అనే పుస్తకాన్ని వెలువరిస్తోంది. ఈ ములుగు జిల్లా సమగ్ర స్వరూపంలో ములుగు జిల్లాకు చెందిన చరిత్ర, నైసర్గిక స్వరూపం , నీటిపారుదల, వ్యవసాయం, పర్యాటక, విద్యా, రాజకీయ, ఆధ్యాత్మిక, సామాజిక, కళా రంగాలతో పాటు పలు అంశాల గురించిన సమాచారం ఉంటుంది. ములుగు జిల్లా చరిత్రపై మొట్టమొదటిసారిగా వెలువరించే ఈ గ్రంధానికి ములుగు కు చెందిన ఒక్కో అంశంపై సమగ్ర వ్యాసాలు పంపించాల్సిందిగా ములుగు జిల్లాలోని రచయితల నుండి తెలంగాణ సారస్వత పరిషద్ అహ్వానిస్తోంది. మీరు రాసే వ్యాసాలను అమ్మిన శ్రీనివాస రాజు మొబైల్ నెంబర్ 7729883223, కె వెంకటరమణ 98499 05900 లకు వాట్సాప్ ద్వారా పంపించాలని సారస్వత పరిషద్ తెలియచేసింది. ఇప్పటికే కొన్నిఅంశాలపై పలువురు రచయితలూ వ్యాసాలూ పంపారని తెలిపింది. జిల్లా కు సంబందించిన పలు చారిత్రిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ అంశాలపై మీ రచనలను పంపించాల్సిందిగా పరిషద్ ఒక ప్రకటనలో కోరింది.

## పులి వెళ్లిపోయింది

**ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

ములుగు పరిసర గ్రామాల్లో సంచరించిన పెద్దపులి వెళ్ళిపోయినట్లుగా తెలు స్తుంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు సైతం ధ్రువీకరిస్తున్నారు. కొద్ది రోజులుగా ములుగు మండలం పత్తిపల్లి, కాసిం దేవి పేట తదితర గ్రామాలతో పాటు, వెంకటాపూర్ మండలంలోని సింగర కుంట పల్లె, పాలంపేట పరిసర గ్రామాల్లో పులి సంచారంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. దీనిపై ఫారెస్ట్ అధికారులు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి అధికారులతో బృందాలుగా తయారై పులి ఆనవాళ్లను గుర్తించేందుకు గాను సవాలుగా తీసుకున్నారు. పులి పాదముద్రలతో దాని సంచారాన్ని తెలుసుకుంటూ అది ఎటువైపు వెళ్లిందో దాని ఆచూకీ కోసం నిఘా ఏర్పాటు చేశారు. పాలంపేట పరిసర గ్రామాల్లో పులిని సీసీ కెమెరాలు సైతం గుర్తించారు. ఈ నేపథ్యంలో పెద్దపులి ములుగు ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి వెళ్ళిపోయినట్లుగా సమాచారం ఉంది. ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంబంధిత అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు పులి ప్రాణాలతో పాటు ప్రజల ప్రాణాలు, పశువుల ప్రాణాలు కాపాడేందుకు పడ్డ తపనను అభినందిస్తున్నారు.

## లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ఆసుపత్రి బిల్లులతో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంల ద్వారా సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసు కున్నారు. దీంతో గుత్తా నర్సింహారెడ్డికి రూ. లక్ష, సుంకరి నర్సింహాకు రూ.60వేలు ప్రభుత్వం ద్వారా మంజూరయ్యాయి. ఈ మంజూరైన చెక్కులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్ నాయకులు జనపాల శ్రీను, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, మర్రి రమేష్, మేడబోయిన శ్రీను, బోయ స్వామి, ఎలిమినేటి హరి ప్రసాద్, అనంతుల శంకర్, మందుగుల కుమార్, బోయ లక్ష్మయ్య, గంగాపురం వెంకన్న, బోయ రాములు, మర్రి సత్తయ్య, కంబాలపల్లి లింగస్వామి, జనపాల నర్సింహ, అంతటి నాగరాజు, మాదగోని వెంకన్న, మాదగోని మహేష్, బొడ్డు యాదయ్య, వసుకుల శంకర్, పాకాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల నిర్మాణం

**దుగ్గొండి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో మరవురాని ఘట్టమని, రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం దుగ్గొండి మండలం గిర్నిబావి జి ఆర్ బి ఫంక్షన్ హాల్లో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులు అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి గార్ల చిత్రపటాలకు సమావేశం పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 మొదలుకొని 1951 వరకు కొనసాగిందని, ఈ పోరాటంలో కమ్యూనిస్టులు నిజాం సర్కార్ కు మరియు నిజాం కు తొత్తులుగా ఉన్న రజాకార్లకు, దేశ్ ముఖ్,



మరియు భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటంలో అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి గార్లు చేసిన పోరాటం భావి తరాలకు ఆదర్శనీయమని, నేటి యువత అలాంటి గొప్ప కమ్యూనిస్టు నాయకుల చరిత్రను తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా నిరంకుశ పాలన నుండి సుమారు మూడువేల గ్రామాలు విముక్తిని పొంది కమ్యూనిస్టుల పాలనలోకి వచ్చాయని, అదేవిధంగా నాలుగు వేల 500 మంది అమరులు అయ్యారని, వారి త్యాగ ఫలితంగానే పది లక్షల ఎకరాల భూములను పేదలకు పంచారని, తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిందని అన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు త్యాగాలు చేస్తే, సాయుధ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని బిజెపి నాయకులు రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య జరిగిన కొట్లాటగా మాట్లాడడం వారి రాజకీయ అవగాహన లేమికి నిదర్శనమని, సాయుధ పోరాటం గురించి మాట్లాడి నైతిక హక్కు వారికి లేదని అన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాలలో ప్రజలను పెద్ద మొత్తంలో భాగస్వామ్యం చేయడానికి పార్టీ కార్యకర్తలు పూనుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, వంగల రాగసుధ, కన్నం వెంకన్న, మండల కార్యదర్శులు సింగతి మల్లికార్జున్, దామ సాంబయ్య, కలకోట్ల యాదగిరి, గాజుల వెంకటయ్య, డివిజన్ కమిటీ సభ్యులు గటికె జమున, తడుక కౌసల్య, గీసపాక కొమురయ్య, బుడిమే సురేందర్, బత్తిని కుమారస్వామి, అనుముల రమేష్, సొల్లేటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల సంఘం డివిజన్ కన్వీనర్‌గా నర్సింగరావు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

అంతర్జాతీయ మానవ హక్కుల అసోసియేషన్ నర్సంపేట డివిజన్ అధ్యక్షులుగా చెన్నారావుపేట గ్రామానికి చెందిన సాదు నర్సింగరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రశాంత్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇంచార్జి నర్మెట్ట యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరకూడి భాస్కర్‌రావు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రవికిరణ్‌ల సమక్షంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరి చిరంజీవి, ప్రధాన కార్యదర్శి సునిత, కొమ్ముల దిలీప్, నాగరాజు, మండల అధ్యక్షురాలు గంగిడి కవిత, బొమ్మెర యాదాద్రి, మాదారపు శ్రీనివాస్, కత్తి స్వామిగౌడ్, తీగల అశోక్‌కుమార్, అరిగెల కుమారస్వామి, కుసుమ ఆమని, మేకల సుధ, మంజుల పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి బిఆర్ఎస్ పార్టీ-మాజీ ఎమ్మెల్యే పెద్ది

**నల్లబెల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

అధికారంలో ఉన్న లేకపోయినా పేదలు, రైతుల పక్షపాతి బిఆర్ఎస్ పార్టీ అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని లెంకాలపల్లి శివారు అనుములోని పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుముల. శ్రీను. ముస్కు. నరేష్. బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి అశోక్ ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో ఆదివారం చేరారు. పార్టీలో చేరిన వారికి పెద్ది కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలు, రైతుల



పక్షపాతిగా వ్యవహరించి సంక్షేమ పథకాలను అందించిన ఘనత సాధించామన్నారు. రైతు బంధు పథకాన్ని దేశంలోనే ప్రప్రథమంగా తెలంగాణ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించి దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూసే విధంగా చేశాడని గుర్తు చేశారు. ఈ రైతు బంధు పథకాన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వం సైతం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పెట్టిన పథకాన్ని ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా అమలు చేసిందని ఆయన గుర్తు చేశారు. మార్పు వస్తుందని నమ్మి ఓటేస్తే కాంగ్రెస్ పార్టీ అటు నిరుపేదలను ఇటు అన్నం పెట్టే అన్నదాతలను పూర్తిగా మోసం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనించిన ప్రజలు కెసిఆర్ తో పాటు టిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గన్నెబోయిన చేరాలు గౌడ్. కస్తూరి రవీందర్. ఉపస. చందర్. సింగిరెడ్డి శ్రీను. రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ పట్టణ కమిటీని సన్మానించిన గౌడ జర్నలిస్టులు



**నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ గౌడ సంఘం నూతన కమిటీని నర్సంపేట గౌడ జర్నలిస్టులు సన్మానించారు. గౌడ పట్టణ కమిటీని ఇటీవల ఎన్నుకోగా ఆదివారం పట్టణ గౌడ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు, సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్క గౌడబిడ్డ పాటుపడాలని కోరారు. నర్సంపేట పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుండి 7 వరకు కంఠమహేశ్వర స్వామి సూరమాంబదేవి, రేణుక ఎల్లమ్మతల్లి జమదగ్ని బోనాల మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వెంకటేశ్వర్లు గౌడ్ పిలుపునిచ్చారు.

### -గౌడ జర్నలిస్టులకు సన్మానం..

నర్సంపేట పట్టణ జర్నలిస్టులను నూతనంగా ఎన్నికైన నర్సంపేట పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం ఉపాధ్యక్షుడు గాదగోని సాంబయ్య గౌడ్, ఆర్థిక కార్యదర్శులు నాతి సదానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, డైరెక్టర్లు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మొగలగాని సురేష్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగెల్లి ప్రమోద్ గౌడ్, చుక్క రవి గౌడ్, సంఘ సభ్యులు తాళ్లపెల్లి చంద్రమోళి గౌడ్, తాటేటి లక్ష్మణ్ గౌడ్, కోల చరణ్ గౌడ్, జర్నలిస్టులు కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, రడం శ్రీనివాస్ గౌడ్, బుర్ర వేణు గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, తడుక రమేష్ గౌడ్, వడ్లకొండ పవిత్రన్ గౌడ్, వడ్లకొండ రాజ్ కుమార్ గౌడ్, కొయ్యడి సనత్ గౌడ్, గోపగాని శోభన్ గౌడ్, బండారి సుమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్ కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారము నర్సంపేట మండలంలో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం రాజేశ్వరరావు పల్లె, చంద్రయ్య పల్లె గ్రామాలలో ఆదివారం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కావున ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేసే పార్టీ గెలుపుకు సహకరించాలి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అధ్యక్షుడు కత్తి కిరణ్ కుమార్ గారు అన్నారు. అలాగే ఈ రెండు గ్రామాలలో నూతనంగా గ్రామ పార్టీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజేశ్వరరావు పల్లె గ్రామ పార్టీ అధ్యక్షునిగా బొజ్జ కృష్ణంరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కీసరి అజయ్, చంద్రయ్య పల్లె గ్రామ పార్టీ అధ్యక్షునిగా భాషా బోయిన పావయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎడెల్లి రాజిరెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ రెండు గ్రామాలలో పూర్తి కమిటీలను ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జిరాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ పెండ్యాల మధు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బొజ్జ ఐలయ్య, దౌడు భాస్కర్, కార్యదర్శులు యర్రం మోహన్, జర్పుల బద్దు, రెండు గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసిన నూతన గౌడ సంఘం

**నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేటగౌడ సంఘం నూతన కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కంఠమహేశ్వర స్వామి ఉత్సవ పండుగ కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను అందించారు. వచ్చేనెల 4వ తారీఖు నుండి 7తారీఖు వరకు కంఠమహేశ్వర స్వామి పండుగ గౌడ బంధుమిత్రుల ఆధ్వర్యంలో ఉత్సవాల ను ఘనంగా నిర్వహించాలని నూతన కమిటీ కోరారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ గౌడ గీత పారిశ్రామిక సహకార సంఘం నర్సంపేట అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు గాదగోని సాంబయ్య గౌడ్, ఆర్థిక కార్యదర్శులు నాది సదానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, డైరెక్టర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మొదలుగాని సురేష్ గౌడ్, వేముల క్రిష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగెల్లి ప్రసాద్ గౌడ్, చుక్క రవి గౌడ్, గౌడ గీత కార్మికులు, తాళ్ల చంద్రమోళి గౌడ్, పుల్లూరు రవి తదితరులు పాల్గొన్నారు.



# బుల్లెట్ బండి పై మేడారంలో పర్యటించిన మంత్రి సీతక్క

### ముందు ములుగు ఎస్పి శబరిష్..
### వెనుక మంత్రి సీతక్క
### హోదాను పక్కనపెట్టి బుల్లెట్ బండి పై కలియ తిరిగిన సీతక్క.
### మేడారం జాతర రహదారులను పరిశీలించి పలు సూచనలు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా మేడారం మహా జాతర ఏర్పాట్లను పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క ఆదివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ములుగు ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క మేడారం పరిసర ప్రాంతాల్లో బుల్లెట్ బండి పై పర్యటించి రహదారుల పరిస్థితిని పరిశీలించారు. జాతర సమయంలో లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ట్రాఫిక్ జామ్‌లు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాల్సిన ప్రత్యేక మార్గాలపై పోలీసు అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. ప్రముఖుల రాకపోకల వల్ల భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. జాతర ప్రాంతంలో వాహనాల కదలిక, పార్కింగ్ సదుపాయాలు, అత్యవసర వాహనాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా సమగ్ర ప్రణాళిక ప్రకారం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. మంత్రి అనే హోదాను పక్కనపెట్టి మంత్రి సీతక్క ఎస్పీ తో బుల్లెట్ బండి పై ప్రయాణించి మహా జాతర ఏర్పాట్లను పరిశీలించడంతో స్థానికులు మంత్రి సీతక్కను పొగడ్తలతో ముంచేత్తారు.

# దిగివచ్చిన సన్న బియ్యం ధరలు

### రేషన్ బియ్యం తో తగ్గిన ధరలు
### క్వింటాలుకు రూ.1000 వెయ్యి వరకు తగ్గింపు
### ప్రజలపై తగ్గిన ఆర్థిక భారం



**ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** గత కొద్ది నెలలుగా ఆకాశం అంటిన సన్న బియ్యం ధరలు దిగి వచ్చాయి. క్వింటాలుకు వెయ్యి రూపాయలు తగ్గడంతో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఊరట లభించింది. గత ఆరు నెలలుగా ఎగసి పడిన సన్న బియ్యం ధరలు ఇప్పుడు భారీగా తగ్గుముఖం పట్టాయి. ఒకప్పుడు క్వింటాలుకు ఐదు వేల నుండి 6000 రూపాయల వరకు వెచ్చించాల్సి వచ్చి నా సామాన్య కుటుంబాలపై పెనుబారం పడేది. ప్రస్తుతం అవే బియ్యం క్వింటాలుకు రూ.4500 లోపే ధర పలుకుతుంది. సగటున క్వింటాలుకు వెయ్యి రూపాయల తగ్గడంతో పేద మధ్య తరగతి వర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థలో పేద ప్రజలకు జూన్ నెల నుండి సన్న బియ్యం అందజేస్తుంది. ఈ సన్న బియ్యం కారణంగా పేద ప్రజలు వాటినే తింటున్నారు. గతంలో రేషన్ షాప్ ద్వారా ప్రజలకు దొడ్డు బియ్యం ఇస్తే వాటిని తినకుండా అమ్ముకొని సన్న బియ్యం కొనుగోలు చేసేవారు. రేషన్ కార్డు ఉన్నవారికి ఉచిత బియ్యం సన్న బియ్యం సరఫరా చేస్తుండడంతో వాటిని అమ్మకుండా వండుకొని తింటున్నారు. గతంలో దొడ్డు బియ్యం దళారులకు అమ్ముకొని మార్కెట్లో ఉన్న సన్న బియ్యం కొనుగోలు చేయడంతో సన్నబియ్యంకు మార్కెట్లో డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం ప్రభుత్వమే నేరుగా సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రస్తుతం ప్రతి ఒక్కరు ఉచిత రేషన్ బియ్యాన్ని తింటున్నారు. గతంలో మార్కెట్లో జైశ్రీరామ్ పాత బియ్యం ధరలు క్వింటాకు రూపాయలు 7500 వరకు దూసుకెళ్లింది. ఇప్పుడు అదే బియ్యం రూ. 6 వేల లోపే దొరుకుతున్నాయి. ఇప్పుడు అదే కొత్త బియ్యం 6000 రూపాయలు లోపు దొరుకుతున్నాయి. హెచ్ఎంటి బియ్యం 6000 నుండి 4500 రూపాయల కు పడిపోగా, బిపిటి బియ్యం రూపాయలు 5500 నుండి 4300 వరకు తగ్గింది. అలాగే తెలంగాణలో అత్యధికంగా అమ్ముడై తెలంగాణ సోనామసూరి ఆర్ఎన్ఆర్ బియ్యం ధర రూపాయలు 5800 నుండి 4600 కు పడిపోయింది ఇప్పుడు అదే బియ్యం రూపాయలు 4300 లభిస్తున్నాయి. రేషన్ కార్డుల లబ్ధిదారులు రాష్ట్రంలో సుమారు 99 లక్షల మంది ఉన్నారని ప్రభుత్వాలు లెక్కలు చెబుతున్నాయి వీటికి చెందిన 3.20 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రతినెల సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. దీంతో రాష్ట్రంలో సహజంగానే మార్కెట్లో సన్న బియ్యం ధరలు పడిపోయాయి. రాష్ట్రంలో 80 శాతం మంది ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని వినియోగిస్తున్నారు. బియ్యం ధరల పతనానికి కారణమైన ఉచిత బియ్యంలో నూకల శాతం ఎక్కువగా ఉండడంతో అన్నం ముద్దగా మారుతుంది. ఉచిత బియ్యంతో మార్కెట్లో సన్న బియ్యం ధర పతనానికి ఉచిత బియ్యం కారణంగా తెలుస్తుంది. మొత్తంగా ప్రభుత్వం చెప్పిన సన్న బియ్యం పంపిణీ మార్కెట్లో బియ్యం ధరల పతనానికి కారణమైంది. పేద మధ్యతరగతి ప్రజలు అదనపు ఖర్చు లేకుండా నాణ్యమైన బియ్యం పొందుతున్నారు.

# బంజరు పల్లి గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా కొండేర

### కాంగ్రెస్ పార్టీ పట్టిష్టతకు మహిళలకు కృషి చేయాలి
### ములుగు మండల మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు
### గుంటోజు పావని



**ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి సూచనల మేరకుములుగు మండల బంజరుపల్లి గ్రామం నందు మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ నియామకం కోసం సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని విచ్చేసి ములుగు మండల బంజరుపల్లి గ్రామ మహిళా కాంగ్రెస్ కమిటీని నియమిస్తూ, నియామక పత్రాలను అందజేశారు. అధ్యక్షురాలు గా కొండె రఉపాధ్యక్షురాలు గా కోడిపుంజుల అన్నపూర్ణప్రధాన కార్యదర్శి గా గంగుల అంజలి కోశాధికారి గా పిట్టల లఅధికార ప్రతినిధి గా భీమగాని శ్రీలత కార్యదర్శి గా దాసరి కుమారి సహాయ కార్యదర్శి గా ముద్దసాని సరోజన ఎంపికయ్యారు. అలాగేకార్యవర్గ సభ్యులుగా తోగరి కవిత, దాసరి సారమ్మ, దాసరి రజిత, ముద్దసాని విజయ, వేములపల్లి రమ, రాకెలా వాణి, కంచం జానకి, బండి దేవక్క, భీషెట్టి భాగ్యభ్మైరవేణి దివ్య, కొండె శైలజ తో ములుగు మండల బంజారుపల్లి గ్రామ మహిళా కాంగ్రెస్ కమిటీని నియమిస్తూ గుంటోజు పావని నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్టల రాధిక, ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ కార్యదర్శి అల్లూరి సంధ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# జగ్గన్నపేటలో సైతం తప్పని యూరియా తిప్పలు

### టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి

**ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో సొసైటీ ముందు యూరియా కోసం ఆధార్ కార్డులతో మరియు రైతులు క్యూ లైన్ లో నిలబడి అవస్థలు పడుతున్నారని టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి తెలిపారు. గత పది సంవత్సరాలు గా యూరియా కోసం ఎప్పుడు కూడా క్యూ లైన్లు కట్టిన దాఖలాలు లేవని నాగజ్యోతి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కోసం పోలీసులను పెట్టి పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ యూరియా కోసం క్యూ లైన్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో కూడా ఇదే పరిస్థితి ప్రభుత్వం ఉన్నదా లేదా తెలియని పరిస్థితి ఉందని ఆమె ఆవేదన చెందారు.



## ములుగు వార్త

# న్యాయం గెలిచింది.

### బాధితుడు ఉన్న అంబులెన్సు వద్దకే వచ్చి విచారణ చేపట్టిన జడ్జి.
### కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని భీమా సంస్థకి దేశాలు.
### బాధితులకి కోటి రూపాయల పరిహారం చెల్లిస్తామని అంగీకరించిన భీమా సంస్థ



**వెంకటాపురం ప్రభాత వార్త,** వెంకటాపురం గ్రామానికి చెందిన జాపతి వెంకటేశ్వర్లు పురుగు మందుల దుకాణంలో గుమస్తాగా, ఆయన భార్య పద్మ రైతు కూలీగా పనిచేస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం. చిన్న కుమారుడు జాపతి దీక్షిత్(22) బాచుపల్లిలో ఇంజినీరింగ్ రెండో ఏడాది చదువుతున్నాడు. 2023 ఆగస్టు 12న తన స్నేహితులతో కలిసి ఓ అద్దె కారులో అనంతగిరి హిల్స్‌కు విహార యాత్రకు వెళ్లారు. మార్గంమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దీక్షిత్ తలకు తీవ్ర గాయం కావడంతో శరీరం చచ్చుబడిపోయింది. తల్లిదండ్రులు తమ స్తోమతకు మించి... సుమారు రూ.60 లక్షల వరకు అప్పు చేసి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. బాధితుడికి రూ.1.50 కోట్ల పరిహారం చెల్లించాలని గో డిజిట్ ఇన్సూరెన్స్ సంస్థపై కేసు వేశారు. ఈ క్రమంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో ఈ కేసు విచారణకు వచ్చింది. బాధితుడు అంబులెన్స్‌లో ఉన్నట్లు తెలుసుకున్న న్యాయ సేవాసమితి ఛైర్‌పర్సన్, 12వ అదనపు చీఫ్ జడ్జి షౌకత్ జహాన్ సిద్దిఖీ నేరుగా అంబులెన్స్ దగ్గరికి వెళ్లారు. బాధితుడి, కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకున్నారు. నెల రోజుల్లోపు రూ.కోటి పరిహారం చెల్లించాలని, ఆ మొత్తాన్ని నేరుగా బాధితుడి అకౌంట్‌లో జమ చేయాలని భీమా సంస్థను ఆదేశించారు. అందుకు భీమా సంస్థ ప్రతినిధులు అంగీకరించారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త** బిఆర్ఎస్ పార్టీ నుండి కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ వేగ కళ్యాణి ప్రకటనలో తెలిపారు. ఆదివారం తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామపంచాయతీ కన్నెపల్లి గ్రామం లో జరిగిన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. ఊరట్టం గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబెర్ చర్ప వెంకటరమణ ఆధ్వర్యంలో 30 బి అర్ ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్శితులు అవుతున్నారని తెలిపారు. ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగా కళ్యాణి ఆ 30కుటుంబాలను పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారని పేర్కొన్నారు . అనంతరం మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ రేగా కళ్యాణి మాట్లాడుతూ మేడారం జాతరకు పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తుందన్నారు. దసరా తర్వాత ఇంకా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు కొరకు కృషి చేస్తుందని తెలిపారు. కొంతమంది ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, గత ప్రభుత్వం లో నష్ట పరిహారం ఎందుకు ఇవ్వ లేదో చెప్పాలని బి అర్ ఎస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. గుడి అభివృద్ధి విషయం కూడా రాజకీయం చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమం లో సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కోర్నిబెల్లి సావిత్రి, గ్రామ కమిటీ అధ్యక్షులు కోటే నర్సయ్య, మాజీ సర్పంచ్ గణపతి, సీనియర్ నాయకులు కాక సారయ్య, కిరణ్, చెర్ప నేతాజీ, గొంది సరిత తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో వైభవంగా ప్రారంభమైన బొడ్డెమ్మ పండుగ

### ఒక్కేసి పూవ్వేసి చందమామ ఒక్కజాములాయె చందమామ
### పిల్లలు, పెద్దలు ఆడంభరంగా బొడ్డెమ్మ మూడవరోజు,,,
### తాడ్వాయి మండల కేంద్రం, మేడారం,,కాటాపురం ఏరియలో

**మేడారం ప్రభాతవార్త I4)** ఆడపడుచుల పండుగ రానేవచ్చింది, తెలంగాణా రాష్టంలో అత్యంత వైభవంగా జరిగే ఈపండుగ మొదటగా బొడ్డెమ్మను ఆడుతారు. తొమ్మిదిరోజుల పాటు ఆడిన తర్వాత ఎంగిలిపూల బతుకమ్మ (అమావాస్య)వస్తుంది. ఎజెన్సీలో బొడ్డెమ్మ పండుగ ప్రారంగమైంది. తాడ్వాయి మండలంలో ఈపండుగను కనులవిందుగా ఆడుతారు. ప్రారంభమై మూడవరోజుకావస్తుంది. పీల్లలు, పెద్దలు రకరకల పూలను తెచ్చి బొడ్డెమ్మను పెర్చుతారు. మద్యలో పసుపు తొ గౌరమ్మను పెట్టి కుంకుమ, ముగ్గుతొ అలంకరిస్తారు గౌరమ్మ చుట్టు కిందివరకు రకరకాల పూలను పేర్చి సాయంత్రం 6 నుంచి ఏడు ఇంటిదాక ఆడుతారు. చప్పట్లు కొడుతు, పాటలుపాడుతు బొడ్డెమ్మ చుట్టుతిరుగుతు ఉల్లాసంగా, ఉత్సాహం గా అడిసంబరాలు చేస్తున్నారు ఏజెన్సీగ్రామాల్లో ఈపండుగ కనులపండుగ్గ చేస్తారు. కాటాపురం ఏరియా లొ, తాడ్వాయి మండలం ఇందిరానగరం, ఎస్టీకాలనీ, కామారం, నర్సింగాపురం, గంగారం, మేడారం, వెంగ్లాపురం,



నార్లాపురం లింగాల గ్రామాలలో బోడ్డెమ్మ పండుగ ఆడుతున్నారు. మూడురోజుల దాక ఆడినాక అప్పటికి బొడ్డెమ్మను నీల్లలో వేయకుండా గద్దెవద్దనె వదిలేసి ఇండ్లకు చేరుతున్నారు. నాలుగోవరోజునుంచి ఊరికి సమీపంలోని కుంటల్లో. వాగులో వదిలేసి వస్తారు. ఈవిదంగా ఎనిమిది రోజులు ఆడిన తర్వాత తొమ్మిదవరోజు నీల్లలో వదిలేసి పోయిరావమ్మా పోయిరా అంటు మొక్కులు సమర్పించుకుంటారు..విద్యుత్ వెలుగులో కనులవిందుగా ఆడుతున్నారు. కోలాహలంగా కోలాటం వేస్తు సంబరాలు చేస్తున్నారు. ఇంటిల్లి పాది ఇంటిపనులతొ అలసి ఉన్న ఆడపడుచులు పిల్లలు రాత్రి రెండుగంటల దాక బొడ్డెమ్మ ఆట,పాటలతొ ఆలసట తీరిపోతుంది.

# రోడ్ల నిర్మాణం,పార్కింగ్ స్థలాలపై నజర్,,!!

### మంత్రికి వినతిపత్రం సమర్పించిన నార్లాపురం గ్రామస్తులు



**మేడారం ప్రభాతవార్త I5)** మహా జాతర సమీపిస్తున్నందున పనులపై నజర్ వేయండని మంత్రిసీతక్క సూచించారు. మేడారంలో సుడిగాలిపర్యటన చేశారు.మొదటగా పస్రానుంచి వెంగళాపురం సందర్సించారు ఇక్కడిరోడ్డును పరశీలించారు. వాహనాలరద్దీతొ రోడ్డుగుంతలు పడింది. అంతేకాకుండా ప్రవేటువాహన దారులు, భక్తులవాహనాలు ఈరహదారి మీదుగా నార్లాపురం చింతలవద్ద పార్కింగు చేస్తారు. పడిగాపురం, ఎలుబాక రోడ్లను సైతం పరశీలించారు. ఈగ్రామాల ద్వారభక్తులు జంపన్నవాగుకు చేరుకుంటారు. కాబట్టి రోడ్ల అభివృదద్ధి, పార్కింగు స్థలాలపరశీలన పై మాట్లాడారు. ..మంత్రికి నార్లాపురం గ్రామస్తు లవినతిపత్రం,,,!!!!!!!!!!!స్తానికంగా నెలకొన్న సమస్య లపై నార్లాపురం గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. మంత్రి సీతక్క వచ్చిన విషయం తెల్సుకుని అక్కడికి చేరుకుని వినతిపత్రం సమర్పించారు పరశీలించిన మంత్రిసానుకూలంగా స్పందించారు. అధికారులతొ చెప్పిసమస్య పరిస్తానని తెలిపారు. రైతులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. సీతక్కవెంగ్లాపురం, గొనెపెల్లి, పడిగాపురం గ్రామాల రోడ్లపై దృష్టిపెట్టి మాట్లాడటంపై హర్షం వెలిబుచ్చారు. ..పార్కింగ్ స్థలాలపరశీలన,,!!!!!!!!!!!పార్కింగ్ స్థలాలు సైతం పకడ్బందిగా ఉండాలని సూచ్చారు పార్కింగ్ స్తలాలపనులపై జిల్లా ఎస్పితొ మాట్లాడారు. ములుగు డి ఎస్పి రవీందర్ ,పస్రా సి ఐ దయాకర్ తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అద్యక్షుడు పైడాకులు ఆశోక్ మార్కెట్ కమిటిచైర్ పర్సన్ రేగకళ్యాణి, ,గ్రాంథాలయ చైర్మెన్ ,రవిచంద్ర, మేడారం ట్రస్టుచైర్మెన్ లచ్చుపటేల్ తాడ్వాయి మాజిసర్పంచు ఇర్పసునీల్ దొర, తదితరులు

# మంగపేటలో అంబేద్కర్ కమిటీలు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి.

*మంగపేట సెప్టెంబర్14, ప్రభాతవార్త.*

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ, అధ్యక్షులు ఎర్పుల శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సెత్రిక్ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థపకులు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, యెంపెల్లి సమ్మయ్య, గంగర్ల రాజారత్నం, పళ్ళికొండ యాదగిరి, సీనియర్ నాయకుల సూచనల మేరకు తెలంగాణ అంబెద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, ఏటూరునాగారం సబ్ డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ, తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండలం అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం, మండల కమిటీ ఆధ్వర్యంలో మంగపేట మండలం లోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని, అంబేద్కర్ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకువెళ్ళాలనే ఉద్దేశంతో, తెలంగాణ అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయాలనే ఆలోచన తో గ్రామాల్లో తెలంగాణ అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీలను నియమించడం జరిగిందని తెలిపారు.కమలాపురం అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు.. దాసరి బుజ్జి ప్రధాన కార్యదర్శి..గాజర్ల అశోక్ ఉపాధ్యక్షులను, గోలి శేఖర్ కార్యదర్శి , గౌరవ సలహాదర్లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. మంగపేట అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ.అధ్యక్షులు, కోలుకుల సతీష్ప్రధాన కార్యదర్శి దాసరి శంకర్ కోశాధికారి బనాల నవీన్ ప్రచార కార్యదర్శి ఎల్ పి నవీన్, ఉపాధ్యక్షులు, కార్యదర్శిలు, గౌరవ సలహా ద్ధరులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.తిమ్మంపేట అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ. అధ్యక్షులు. దుర్గం శివ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి. బోడ శివయ్య కోశాధికారి. కొండగొర్ల



శ్రీను, ప్రచార కార్యదర్శి గా బోడ సురేష్, క్రీడా కార్యదర్శి గా జాడి శ్యాం ప్రసాద్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, గౌరవ సలహా ధర్లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.చేరుపల్లి అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ.అధ్యక్షులు బేత శ్రీను,ప్రధాన కార్యదర్శి.. యెంపెల్లి సతీష్ కోశాధికారి గంపల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి గా సాధనపెల్లి పోతురాజు మరియు ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, గౌరవ సలహాదర్లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. బోర్ నర్సాపూర్ అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ. అధ్యక్షులు లంజపెల్లి నర్సప్రధాన కార్యదర్శి మూగల చంటి కోశాధికారి కాపుల వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి గద్దల మురళి ఉపాధ్యక్షులు,కార్యదర్శులు, గౌరవ సలహా దారులు, కార్యవర్గ సభ్యులను ఎన్నిక చేసారు. నీలాద్రిపేట గ్రామ నూతన కమిటీ అధ్యక్షులు జాడి రవి ప్రధాన కార్యదర్శి జనగాం చుక్కయ్య ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, గౌరవ సలహాదర్లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎదురుగట్ల రామస్వామి, జాడి సాంబాశివారావు, బసరికాని నాగార్జున, గాజర్ల రాజు, దాసరి ఎల్లయ్య, జనగాం బాను, మెడిపెల్లి శశి,తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

### పసర ఎస్సై అచ్చ కమలాకర్.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని, సేవించిన వారిపై తగు చట్టపరమైన చర్యలు తీసు కుంటామని పసర ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు.ఎస్సై మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ప్రధాన రహదారుల మీద బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ, సేవించిన మద్యం సీసాలను వాటిని రోడ్లపై



పగలగొడుతూ వికృత చేష్టలు చేయకూడదని, రహదారిపై వెళ్తున్న వారిని మద్యం సేవించి భయభ్రాంతులకు గురి చేయరాదని అన్నారు. ప్రతిరోజు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో పలు రహదారుల మీద పోలీస్ పెట్రోలింగ్ నడుస్తుందని పెట్రోలింగ్ సమయంలో తాగి పట్టుబడిన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ కనబడిన తగు చట్టపరమైన కేసులు నమోదు చేయబడతాయని పసర ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు.

## ఏటూరునాగారం వార్త

# ఫోటో ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ప్రభాతవార్త ఏటూరునాగారం, సెప్టెంబర్ 14 ;**

మండల కేంద్రంలోని దివ్య ఫోటో స్టూడియో నందు మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు చిదరాల వాసుదేవ్ అధ్యక్షతన ఆదివారంనిర్వహించిన సమావేశంనకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షులు గడ దాసు సునీల్ కుమార్ హాజరై తెలంగాణఫోటో ఎక్స్పో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరా బాదులో ఈ నెల 19, 20, 21 తేదీలలో తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని నిర్వహిస్తున్న ఫోటో ఎక్స్పో నుఏటూరునాగారం డివిజన్లోగఏటూరునాగారం,మంగపేట, గోవిందరావుపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం,వాజేడు, నూగురు వెంకటాపురం మండలాలలోని ఫోటో, విడియో గ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు .ఫోటో ఎక్స్ పో ప్రాగ్రాంను సందర్శించి నూతనంగా మార్కెట్లోకి వస్తున్న కొత్త టెక్నాలజీలో మెలకువలతో పాటు వ్యాపార అభివృద్ధిలో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లోటపెటల సర్వేశ్వరరావు, బోడ సారయ్య, బండి రమేష్, చిదురాల సాయి కృష్ణ, మడిగల సురేష్,కర్రి.రవి, గుండ్లపెల్లి కార్తిక్, కోడం వివేక్, భూక్య రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సేవలు..

ప్రభాత వార్త వాజేడు

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు. గత మూడు నెలలుగా బస్సు సౌకర్యం లేక అనేక అగచాట్లు పడుతూ ఇంటర్ విద్యకు దూరం అవుతున్నారు, ఈ నేపథ్యంలో నిరుపేద గిరిజన విద్యార్థులు బస్సు సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందుల గురించి కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయకుమార్ పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు, చివరికి విషయాన్ని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీకృష్ణ ఆదిత్య దృష్టికి తీసుకువెళ్లగా.. ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ దివాకర టి యస్ కు తగు సూచనలు అందించారు, దరిమిల ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ డిపో 1 డిఎం అర్పిత స్పందించి వాజేడు మండల విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.ఈ బస్సు సోమవారం నుండి పొద్దున 9గంటలకు పేరూరులో బయలుదేరే వాజేడు మీదుగా ఏటూర్ నాగారం వెళుతుంది, తిరిగి సాయంత్రం నాలుగు గంటల తర్వాత వాజేడు నుండి పేరూరుకి ఈ బస్సు సౌకర్యం ఉంటుంది, మండలంలోని చంద్రుపట్ల, పేరూరు, ధర్మవరం, అయ్యవారిపేట, కోరకల్లు, చెరుకూరు, గొల్లగూడెం, గుమ్మడి దొడ్డి, గ్రామాలకు చెందిన విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మీలాద్ కమిటీ అద్వర్యంలో ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబి ర్యాలీ

**ప్రభాతవార్త ఏటూరు నాగారం సెప్టెంబర్ 14:**

మండల కేంద్రంలో ఈద్ మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఆదివారం జామా మస్జిద్ ఈద్ మిలాదున్నబి మహ మ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగామసీదులో నమాజ్ చదివి, యావత్ మానవాళి , కొరకు ప్రార్థ నలు చేశారు. అనంతరం జామ మస్జిద్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జామియా మసీదు హాఫ్ రెహమాన్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలనీ, సమాజంలో ఎదుటి మనిషికి సహాయ పడటం, ఒకరి ఆకలి తీర్చడం ,ప్రేమ పంచడం, మంచి మార్గంలో నడ వడం మొహమ్మద్ ప్రవక్త సూచించిన సన్మార్గం అని ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీలాద్ కమిటీ సభ్యులు అజ్మాత్ పాషా, ఫయాజ్ పాషా, అజాహర్ పాషా, రిజ్వాన్ పాషా, మిన్హాజ పాషా, గౌస్ గాయాజ్ చంద్ హాకీం నజీర్ అయూబ్ అరిఫ్ ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకితభావం అభినందనీయం

*గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

ఉపాధ్యాయులుగా తమ విధినిర్వహణలో అంకితభావం ప్రదర్శించడం అభినందనీయమని స్థానిక అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ ఎండి కాసిం అన్నారు. వాకర్స్ అసోసియేషన్‌లో అధ్యక్షుడిగా, సభ్యులుగా కొనసాగుతున్న ముగ్గురు



ఉపాధ్యాయులు జిల్లా, మండలస్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు అందుకున్న నేపథ్యంలో వారిని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇటీవల జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్న డాక్టర్ వాంకుడోతు గోపినాథ్, మండల స్థాయిలో పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు భూక్య బాలునాయక్, ముయ్యబోయిన వెంకన్నలను పూలదండలతో, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడైన జర్నలిస్టు బానోతు లక్ష్మణ్‌నాయక్ గిరిజన జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను కూడా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో పాటు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పెనక ప్రభాకర్, బత్తుల శ్రీనివాస్‌లతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

*గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

గూడూరుకు చెందిన శీలం పద్మ ఇటీవల మృతి చెందగా



శ్రీలక్ష్మీనారాయణస్వామి పొదుపు సంఘం నుండి రూ.10వేలు ఆర్థికసాయమందించారు. పొదుపు సంఘం సభ్యులుగా ఉండి మృతిచెందిన వారికి అంత్యక్రియల వ్యయం కింద ఆర్థికసాయమందించే ఆనవాయితిని కొనసాగిస్తున్న క్రమంలో ఆదివారం పొదుపుసంఘం సమావేశం సందర్భంగా మృతురాలి కుమారుడు ఉమేష్‌కు ఈ మొత్తాన్ని అందజేసినట్లు సంఘం ఉపాధ్యక్ష, కార్యదర్శులు చెన్నబోయిన ఉప్పలయ్య, కన్నబోయిన వెంకన్నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ముక్తవరం సత్యనారాయణ, దోని యాదగిరితో పాటు సభ్యులు సంపత్‌కుమార్, చంద్రమౌళి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

*గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని వెంగంపేట గ్రామానికి చెందిన ఆదొండ చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆ గ్రామపెద్దలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంత్యక్రియల నమిత్తం కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థికసాయమందించారు. కార్యక్రమంలో శోభన్‌రెడ్డి, విష్ణు, రాఘవరెడ్డి, దుర్గయ్య, సూర్యనారాయణ, ఈర్య, వెంకట్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన రైతుల కుటుంబాలను ఆదుకోవాలి

*గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

యూరియా కొరకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని దుబ్బగూడెం గ్రామ రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ డిమాండ్ చేసారు. మృతి చెందిన ఇద్దరు రైతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా అందక నానా ఇబ్బందులు పడుతున్నారని, పంటలు సరైన దిగుబడి వచ్చే పరిస్థితులు లేవని మనస్తాపానికి గురవుతున్నారని అన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రైతులకు సరిపడా యూరియా అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉపేందర్ డిమాండ్ చేసారు.

## టియుడబ్ల్యుజె(హెచ్143) కార్యవర్గ ఎన్నిక

*గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్-143) యూనియన్ మండల నూతన కార్యవర్గ ఎన్నికను ఆదివారం గూడూరులో నిర్వహించారు. అధ్యక్షుడిగా ఎస్‌కె యాకుబ్, ప్రధాన కార్యదర్శిగా బానోతు రా వ న్న నా య క్, కోశాధికారిగా గడ్డల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా జిమ్మిడి శ్రీనివాస్, కార్యదర్శిగా మంగ మహేందర్, జిల్లా కమిటి సభ్యుడిగా కమటం సంతోష్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో టియుడబ్ల్యుజె(హెచ్143) జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, కోకన్వీనర్ గాడిపెల్లి శేఖర్ పాల్గొన్నారు.



## అస్తవ్యస్త రోడ్లను బాగు చేయండి

*కేసముద్రం, సెప్టెంబర్ 14, ప్రభాతవా*

ఏ రోడ్డు చూసినా ఏమున్నది గర్వకారణం అనే విధంగా ఉన్న కేసముద్రం మున్సిపాలిటీ లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్ల దుస్థితిని పట్టించుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ డిమాండ్ చేశారు. కోరుకొండపల్లి క్రాస్ రోడ్డు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రధాన రహదారి పొడవునా గుంతలు పడి, కంకర తేలి అధ్వానంగా మారిందన్నారు. చినుకు పడితే చాలు వాహనదారులు , ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, రాత్రి వేళలో ప్రయాణం చేసే వారు గుంతలను గమనించకుండా వెళ్లి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ప్రజలు ఈ రోడ్లతో ఇబ్బంది పడుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోక పోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా రోడ్లను బాగు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## యూరియా కొరతపై పట్టింపులేని పాలకులు

### రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

*గూడూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

రాష్ట్రంలో యూరియా కొరతపై పాలకులకు ఏమాత్రం పట్టింపులేదని, ఒక పక్క రైతుల ప్రాణాలు పోతున్నా చలనం లేదని బిఆర్‌ఎస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ జలగం సంపత్‌రావు, కార్యదర్శి నూకల సురేందర్‌లు ఆరోపించారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యూరియా కూపన్ల కోసమని ద్విచక్రవాహనంపై వెళుతున్న దుబ్బగూడెంకు చెందిన ఇద్దరు గిరిజన రైతులు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన సంఘటనపై వారు తీవ్ర ఆవేదన



వ్యక్తం చేసారు. రైతుల వ్యవసాయ అవసరాలకు సరిపడా సరైన అదనులో యూరియా అందుబాటులో ఉంచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ ముందుచూపు లేని తనానికి ఇది నిదర్శనమన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దుబ్బగూడెం రైతుల కుటుంబాలకు ఒక్కక్కరికి రూ.10 లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపిపి ఆరె వీరన్నతో పాటు ఆ పార్టీ నాయకులు వాంకుడోతు కటార్‌సింగ్, ఎండి రహీంపాషా, బోడ ఎల్లయ్య, రాజారాం, రమేష్, హరీష్, విజయ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## కేసముద్రంలో జిల్లా కలెక్టర్ పర్యటన

*కేసముద్రం, సెప్టెంబర్ 14, ప్రభాతవా*

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం కేసముద్రం మండలంలో పర్యటించారు. యూరియా పంపిణీ కేంద్రాలను సందర్శించి సరఫరా ప్రక్రియను పారదర్శకంగా ప్రణాళిక ప్రకారం రైతులకు అందించాలన్నారు.



రైతు వివరాలతో ఆన్లైన్ మిషన్, రిజిస్టర్ లో నమోదు చేసి అమ్మకాలు కొనసాగించాలని, యూరియా కోఆర్డినేషన్ కమిటీల మీటింగ్ ల ద్వారా రైతు లకు ముందస్తు సౌకర్యాలు కల్పించామన్నారు. నిత్యం యూరియా పంపిణి పై అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ లు, మండల ప్రత్యేకాధికారులు,



వ్యవసాయ, సహకార తదితర విభాగాల సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులలో ఉంటున్నారని అన్నారు. అనంతరం అమీనాపురంలోని ఎం జె పి బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డైనింగ్ హాల్, స్టోర్ గది, కిచెన్ షెడ్, పరిసరాలను పరిశీలించి పిల్లలకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. వైద్య పరీక్షలు చేయించాలని, ప్రతి సబ్జెక్టు పై అవగాహన డిజిటల్ తరగతులు క్రీడా సాంస్కృతిక విభాగాలలో శిక్షణలు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట డి ఏ ఓ విజయనిర్మల, డిఆర్డిఓ పి డి మధుసూదన్ రాజు, తహసిల్దార్ వివేక్, రాజేశ్వరరావు, ఎంపీడీవో క్రాంతి ఉన్నారు.


## ప్రశ్నించే గొంతును నొక్కడమే ప్రజాపాలనా?

*కొత్తగూడ సెప్టెంబర్ 14 ప్రభాత వార్త*

పంట ను బతికించుకోవడం కోసం రైతులు అహర్నిశలు క్యూ లైన్ లో నిలబడి యూరియా కోసం యుద్ధం చేస్తుంటే అధికార పార్టీ నాయకులకు కనబడటం లేదా అని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్ ప్రశ్నించారు. యూరియా కోసం రైతులు రాత్రనక, పగలనక, ఎండకు ఎండి, వానకు తడిసి అన్నమో రామచంద్ర అంటుంటే అధికార పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. శనివారం మండల కేంద్రం లో మల్లెల నర్సయ్య అనే రైతు యూరియా లేక పంట చేతికి రాదని మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్షం పార్టీ అడ్డగోలు ప్రచారం చేస్తుందని ఆరోపించడం సిగ్గు చెటని అన్నారు. రైతు మల్లెల నర్సయ్య ను కుటుంబ సభ్యులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు చేర్పించినప్పుడు రైతు మల్లెల నర్సయ్య స్వయంగా మీడియాకు యూరియ కొరత వల్లనే ఆత్మహత్యయత్నం చేసుకున్నట్లు తెలిపాడని అన్నారు. అనవసర రాజకీయాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజాపాలన అంటూ ప్రజలను రోడ్డు పాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కే దక్కిందని అన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రి సేవలు భేష్..

- బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన వ్యక్తికి వేగంగా చికిత్స
- ప్రైవేట్‌కు ధీటుగా వైద్యసేవలు
- సిటీస్కాన్‌తో తప్పిన ప్రాణాపాయం
- కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా ఆస్పత్రిలో వైద్యులు అందిస్తున్న సేవలపట్ల భేష్ అనిపించుకుంటుందని, అదేవిధంగా జిల్లా ఆస్పత్రిలో కొత్తగా ప్రారంభించిన సిటీస్కాన్ పేషెంట్లకు ఎంతోఉపయోగకరంగా ఉంటుందని కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి తెలిపారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామానికి చెందిన పానుగంటి భిక్షపతి అనే వ్యక్తికి పక్షవాతంతో కూడిన లక్షణాలు ఉండడంతో జిల్లా ఆస్పత్రికి కుటుంబ సభ్యులు ఆలస్యం చేయకుండా తీసుకరాగా వెంటనే విధినిర్వహణలో ఉన్న డ్యూటీ డాక్టర్ మాచర్ల భిక్షపతి వైద్యులతో తక్షణమే ఓపీకి సంబంధించిన ప్రాసెస్ పూర్తిచేసిన అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం ఆదేశాల మేరకు సిటీస్కాన్ చేయించి వైద్యం ప్రారంభించినట్లు తెలిపారు. ఈసందర్భంగా డయాగ్నోసిస్‌కు సంబంధించిన ప్రక్రియను నిముషాల వ్యవధిలోనే పేషెంట్ ఆరోగ్య పరిస్థితులను దిగజారకుండా కాపాడగలిగామన్నారు. ప్రాణాపాయం నుంచి బయటపడిన పేషెంట్‌కు మరింత మెరుగైన వైద్యసేవలకోసం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి రెఫర్‌చేసినట్లు తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో వేగవంతమైన వైద్యం, ఆధునిక సౌకర్యాలను అందిపుచ్చుని వైద్యులు చేసిన సేవలపట్ల ప్రతీ ఒక్కరు కొనియాడారు.

**- ప్రభుత్వ ఆస్పత్రి సేవలు సద్వినియోగంచేసుకోవాలి..: కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి**

ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రిలో లభించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో రోజుకు వందల సంఖ్యలో ఓపీ సేవలు నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ ఆస్పత్రిలో రోజురోజుకు వైద్యులు పేషెంట్లకు అందిస్తున్న సేవలను వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రుల్లో వివిధ సౌకర్యాల ఏర్పాటుపట్ల పేషెంట్ల ఆరోగ్యం విషయంలో మెరుగ్గా ఉంటుందన్నారు. శనివారం పేషెంట్ పానుగంటి భిక్షపతి విషయంలో ఆస్పత్రిలో సిటీస్కాన్ ఉండడంపట్ల నిముషాల వ్యవధిలోనే వైద్యం నిర్వహించినట్లు తెలిపారు. కార్పోరేట్ వ్యవస్థలోకూడా ఇంత తక్కువ సమయంలో వైద్యం నిర్వహించడం జరగదన్నారు. జిల్లా ఆస్పత్రిలో నిముషాల వ్యవధిలో వైద్యం అందించడమనేది సిబ్బంది అప్రమత్తత, వైద్యుల పనితీరుకు నిదర్శనం అన్నారు. కాగా, జిల్లా ఆస్పత్రిలో రోజుకు పది నుంచి పదిహేను వరకు సిటీస్కాన్‌లు జరుగుతున్నాయని, దీని ఏర్పాటుపట్ల పేషెంట్లకు ఎంతో ఉపయోగయుక్తంగా ఉంటుందన్నారు. అలాగే ప్రతీఒక్కరూ కూడా జిల్లా ఆస్పత్రిలో అన్నిసౌకర్యాల ఏర్పాటుకు ఏదో ఒకవిధంగా అభివృద్ధికోసం పాటుపడాలని ఆయన సూచించారు.



# రాజయ్య.. చిల్లర రాజకీయాలు మానుకోవాలి..

- కడియంపై అనుచిత వ్యాఖ్యలకు నిరసన
- రాజయ్య దిష్టిబొమ్మ దగ్ధం

రఘునాథపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

స్టేషన్‌ఘన్పూర్ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న రాజయ్య ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకోకపోతే నీకు రాజకీయ సమాధి తప్పదంటూ జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కడియం శ్రీహరిపై రాజయ్య చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. పదేళ్ల అధికారంలో ఉన్న రాజయ్య నియోజకవర్గ అభివృద్ధిని మరిచి, పదవుల పేరుతో నాయకుల సొమ్మును, కమిషన్ల పేరుతో ప్రజల సొమ్మును దోచుకున్న నువ్వు ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నావా రాజయ్య అంటూ అయనపై ధ్వజమెత్తారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధిష్టానాన్ని ఒప్పించి 900కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తూ, ఇంకోవైపు సంక్షేమ పథకాలు, వ్యవసాయ రంగాన్ని మరోవైపు అభివృద్ధి పథంలో నడిపిస్తూ తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తుంటే, అభివృద్ధిని చూసి ఓర్వలేక రాజయ్య కడియంపై దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని వారు మండిపడ్డారు. పదేళ్లు నువ్వు అధికారంలో ఉన్నప్పుడు నీ ఉపముఖ్యమంత్రి పదవి, ఆరోగ్యశాఖ మంత్రిపదవి ఎందుకు పోయిందో ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. కడియం శ్రీహరి ఇందిరా నోటికాడ బుక్క గుంజుకున్నాడని చెప్పి, ఇందిరపై లేని ప్రేమను నటిస్తూ రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గం ప్రజలపై కపట ప్రేమను వలుకబోస్తూ పాదయాత్రలు చేపట్టడంపట్ల ప్రజలు అంత గమనిస్తున్నారన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మహిళలపట్ల నీ ప్రవర్తన ఇంకాఎవరు మర్చిపోలేదన్నారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలకు ఎవరు ఏమిటో తెలుసని, ఇప్పటికైనా రాజయ్య నీతీరు మార్చుకుని, దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని వారు హితవు పలికారు. లేని పక్షంలో రాజయ్య చేస్తున్న పాదయాత్రను అడుగడుగునా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై రాజయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుని అంతా కలిసి రాజయ్య దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి బొల్లం మణికంఠ, జిల్లా నాయకులు గాదే మహేందర్ రెడ్డి, మినుముల వెంకట్‌రెడ్డి, మేకల నరేందర్, కొయ్యాడ లక్ష్మీప్రభాకర్, నామాల బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ బాషుమియా, పర్ష సిద్దయ్య, తోటకూరి రమేష్, మండల నాయకులు పాల్గొన్నారు.






# గిరిజన జాతిని రాజ్యాధికార దిశగా తీసుకెళ్లాలి

- ఘనంగా సేవాలాల్‌సేన ఆవిర్భావ దశాబ్ది వేడుకలు
- రాష్ట్ర అధ్యక్షులు ఆముగోత్ రాంబాబునాయక్

జనగామ టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

జనగామలో సేవాలాల్ సేన ఆవిర్భావ దశాబ్ది వేడుకలు ఆదివారం ఘనంగా ఎస్ఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలు, గిరిజన పెద్దలు పాల్గొన్నారు. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆముగోత్ రాంబాబునాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన ఉద్యమం కేవలం



సాంస్కృతిక పరిరక్షణకే పరిమితం కాదన్నారు. జాతిని రాజ్యాధికార దిశగా తీసుకువెళ్లడం, సామాజిక-రాజకీయ-ఆర్థిక రంగాల్లో పునర్నిర్మాణం చేయడం మా ప్రధాన ధ్యేయం" అన్నారు. ముఖ్యఅతిథి, జాతీయ అధ్యక్షుడు చినబాబు నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేనను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తాం అన్నారు. ప్రతీ రాష్ట్రంలో సేన బలమైన నిర్మాణం కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం" అని పేర్కొన్నారు. హైకోర్టు సీనియర్ అడ్వకేట్ జోగురాంనాయక్ మాట్లాడుతూ బంజారా - సుగాలి - లంబాడీలకు రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించబడ్డాయని తెలిపారు. కానీ కొందరు రాజకీయ నాయకులు అవగాహన లేకుండా తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. మన సమాజంలో చట్టాలపై అవగాహన పెంపు అత్యవసరం" అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు భూక్య రాజు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రమేష్ నాయక్, రైతు సేన జిల్లా అధ్యక్షులు మూడవత్ రాజునాయక్, మాజీ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, ఎల్‌హెచ్‌పిఎస్ సీనియర్ నాయకులు భాను, బిక్షపతినాయక్, జూమ్లాన్ నాయక్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ధరావత్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో విక్టరీ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ

జనగామ టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

ఆదివారం హైదరాబాద్ బోడుప్పల్ జరిగిన 29వ జాతీయస్థాయి కరాటే పోటీలలో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి పలుపథకాలు కైవసం చేసుకున్నారని విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ జిల్లా అధ్యక్షులు, మాస్టర్ ఒరుగంటి సంతోష్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా పథకాలు సాధించిన వారిలో అండర్ 14సంవత్సరాల బాలికల విభాగంలో మాట్ల జెస్సిక, అండర్ 8సంవత్సరాల బాలికల విభాగంలో చెన్నోజు అక్షయ, అండర్ 8సంవత్సరాల బాలుర విభాగంలో బండ శ్రీరామ్, మహేశ్వరం అశ్విత్‌చంద్ బంగారు పథకాలు గెలుపొందగా, అండర్ 14సంవత్సరాల బాలుర బ్రౌన్ బెల్ట్ విభాగంలో ఒరుగంటి అక్షిత్ మణివర్ధన్, 12 సంవత్సరాల బాలుర విభాగంలో ఒరుగంటి నిక్షిత్ మణివర్ధన్, మట్ల సామ్యేల్ జాన్, సిల్వర్ మెడల్స్ గెలుపొందగా, బాలికల కలర్ బెల్ట్స్ విభాగంలో హృతిక, ఆంధ్రగుండా వర్షిని, బండ అవంతికలు కాంస్య పథకాలు గెలుపొందారని తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థులను విక్టరీ ఫోటో కం కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్, సీనియర్ మాస్టర్లు సదాశివుడు, బాబురావు, సురేష్, గిద్దలూరు శ్రీనివాస్ తదితరులు అభినందించారు.



# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత




ఎండపల్లి ,ప్రభాతవార్త:

బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సహాయ వెల్ఫేర్ ఎన్జీవో కౌన్సిలర్ కదారి లత పేర్కొన్నారు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 12 నుండి 14 వరకు, ప్రపంచవ్యాప్తంగా 39 దేశాలలో వివిధ మత పెద్దలతో, బాల్య వివాహాల నిర్మూలన కోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ అవగాహన కార్యక్రమాలు చేపట్టిందని,జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అనేది పిల్లలపై నేరాలు శిక్షి ఒపబడకుండా ఉండకుండా చూసుకోవడానికి అలాగే బాధితులకు న్యాయం , పునరావాసం లభించేలా చూసుకోవడానికి ఉద్దేశించింది,దానిలో భాగంగా ఆదివారం రోజున ఎండపల్లి మండలం ముంజంపల్లి అలాగే శానబండ గ్రామాల్లోని చర్చిలలో బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన కల్పించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాల్యవివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని,బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరాల లోపు అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా రెండు విధించబడుతాయని, అదేవిధంగా బాల్యవివాహాల వల్ల భవిష్యత్తులో పిల్లలకు మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే ప్రోత్సాహకాలు వివిధ పథకాలు వర్తించవని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సహాయ వెల్ఫేర్ ఎన్జీవో కౌన్సిలర్ కదారి లత పేర్కొన్నారు సందర్భంగా చర్చికి వచ్చినటువంటి వారితో బాల్యవివాహాలుజ జరుపబోవని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు, సందర్భంగా ఈ ప్రాంతంలో బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిసినట్లయితే ఉచిత ఫోన్ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్ సెంటర్1098 కి సమాచారం ఇవ్వాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో ముంజంపల్లి శానబండ చర్చ్ ల పాస్టర్లు ,ప్రజలు ,పాల్గొనడం జరిగింది.

## సహజ ఆహార పదార్థ తయారీ సంస్థ ప్రారంభం

తరిగొప్పుల, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలకేంద్రంలో మిషన్ హాస్పిటల్ ఎదురుగా స్నేహిత ఫుడ్స్ అనే ఆహార ఉత్పత్తుల సంస్థను రైతు కుటుంబాలకు చెందిన ఒంటరి



మహిళలు కలిసి ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ వ్యవసాయ కమిషన్ సభ్యులు భవాని రెడ్డి, తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఇండియా ప్రెసిడెంట్ రాజేశ్వర్ రెడ్డి, సుభిక్ష అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్ నరేందర్ గరిడి కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రాసెసింగ్ యూనిట్లో సహజంగా స్థానికంగా దొరికే వస్తువులతో తయారు చేసేటువంటి మసాలాలు, పొడులు, పచ్చళ్ళు, కారం పొడి ఇతర వస్తువులు తయారుచేసి విక్రయిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీఎఫ్, సుభిక్ష టీంసభ్యులు, తరిగొప్పుల మండలకేంద్రంలో గల వివిధ పార్టీ నాయకులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ నియోజకవర్గ కన్వీనర్‌గా వంశీ



గొల్లపల్లి, ప్రభాతవార్త :

ధర్మపురి నియోజకవర్గ విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ కన్వీనర్ గా జాతీయ విశ్వకర్మ లీడర్ అవార్డు గ్రహీత వ్యక్తిత్వ వికాస నిపుణులు అయిన గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన డా.తాడూరి వంశీ కృష్ణను నియమిస్తూ జాతీయ విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఫౌండర్ మరియు చీఫ్ విశ్వనదుల పుష్పగిరి నియామకపు ఉత్తర్వులు అందజేశారు.నియోజకవర్గంలోని విశ్వకర్మ యువతను సమీకరించి నాలెడ్జ్ సెంటర్ లక్ష్యాలను,ఆశయాలను అమలు చేసేలా యువతను సమన్వయం చేసుకుంటూ జ్ఞాన భాగస్వామ్యం పెంపొందించడం తో పాటు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను సమాజం లోకి తీసుకువెళుతూ అంకిత భావంతో పని చేయాలని సూచించారు.ఈ సందర్భంగా వంశీకృష్ణకు పులువురు శుభాకాంక్షలు తెలిపారు.

## పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలి

### -బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకమల్లారెడ్డి పిలుపు నిచ్చారు. మండలంలోని వెంగలాయిపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా లోక మల్లారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఎంపీటీసీ,జడ్పిటిసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీని బలోపేత చేయడానికి ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా పనిచేస్తూ ఎవరి గ్రామంలో వారు మాజీ మంత్రి ఈశ్వర్ మన గ్రామం కోసం ఇచ్చిన నిధులను,మనం చేసిన అభివృద్ధిని చూపిస్తూ, రానున్న ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చిన్నం తిరుపతి, ఆత్మకూరు చందు,మధుకర్,గురజాల శ్రీనివాస్,సాగి సత్యనా రాయణ రావు,తోట మల్లేశం,రవి,ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, తిరుమనేని నరసిం హారెడ్డి, ఉమ్మెత్తల భాస్కర్‌రెడ్డి,ఉప్పులంచ లక్ష్మణ్,మడిగల తిరుపతి, కానెట్టి వీరేశం,బొడ్డు శంకర్, తిరుపతి నాయక్,రాచకొండ ఆనంద్,నాగుల రాజ శేఖర్ గౌడ్,విజయ్ యాదవ్,అరుణ్, గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్ఎంపీ, పిఎంపి సంఘం మండల అధ్యక్షునిగా లక్ష్మీనారాయణ



గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల ఆర్ఎంపి, పిఎంపి సంఘ ఎన్నికలు జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ఎంపి ,పిఎంపి సంఘ భవనంలో నిర్వహించారు. సర్వసభ్య సమావేశం నిర్వహించిన అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా గూడ లక్ష్మీ ణనారాయణ, ప్రధాన కార్యదర్శి శాతర్ల రవి, కోశాధికారి సూరమల్ల సతీష్ లను ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నికకు సహకరిం చిన సభ్యులకు, సహకరించిన జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు కార్యక్రమంలో ఆర్ఎంపి ,పిఎంపి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుదారపు జ్ఞానేశ్వర్, కోశాధికారి చంద్రశేఖర్ రావు ఎథిక్స్ కమిటీ చైర్మన్ మహేందర్, లీగల్ అడ్వైసర్ శేఖర్, గొల్లపల్లి ఆర్ఎంపి, పి.ఎం.పి సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ బ్రహ్మోత్సవాలలో కుంకుమార్చన



గొల్లపల్లి, ప్రభాతవార్త :

విశ్వకర్మ బ్రహ్మోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని గాయత్రి మాత సంఘ భవనంలో రెండవ రోజు ఆదివారం ఉదయం స్వామి వారికి నిత్య పూజల అనంతరం మయబ్రహ్మ పూజ నిర్వహించారు. సాయంకాలం మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు, యువ తులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు

## " ఫార్మ్-డి " పరీక్ష కేంద్రాలలో మార్పు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

ఈనెల 15వ తేదీ (సోమవారం) నుండి ప్రైవేట్ కాలేజ్ మేనేజ్మెంట్స్ నిరవధిక బంద్ నేపథ్యంలో సెప్టెంబర్ 15వ, 17వ, 19వ తేదీలలో జరగవలసిన " ఫార్మ్-డి " మొదటి సంవత్సరం పరీక్ష కేంద్రాలను మారుస్తూ పరీక్షల నియంత్రణ అధికారి ఆదివారం ఒక సర్క్యులర్ విడుదల చేశారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్సైట్ చూడవచ్చు అని ఆచార్య రాజేందర్ కట్ల ప్రకటన ద్వారా తెలిపారు.

## " లా " పరీక్ష కేంద్రాలలో మార్పు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

ఈనెల 15వ తేదీన (సోమవారం) ప్రైవేట్ కాలేజీ మేనేజ్మెంట్స్ బంద్ నేపథ్యంలో 15వ తేదీ మధ్యాహ్నం 2.00గంటల నుంచి 5.00గంటల మధ్య హంటర్‌రోడ్ లోని అల్లూరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ సైన్సెస్ పరీక్షా కేంద్రంలో జరగవలసిన ఎల్.ఎల్.బి (ఐదు సంవత్సరాల) ఫోర్త్ సెమిస్టర్ పేపరు సుబేదారి యూనివర్సిటీ మహిళా కాలేజీ సెంటర్లో మారుస్తూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు దీనిని గమనించవలసిందిగా పరీక్షల నియంత్రణ అధికారి కోరారు.

## " బీ-ఫార్మసీ " పరీక్ష కేంద్రాలలో మార్పు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

ఈనెల 15వ తేదీ (సోమవారం) నుండి ప్రైవేట్ కాలేజ్ మేనేజ్మెంట్స్ నిరవధిక బంద్ నేపథ్యంలో సోమవారం జరగవలసిన " బీ-ఫార్మసీ" మొదటి, మూడవ, ఐదవ, ఏడవ సెమిస్టర్ (సప్లమెంటరీ) పరీక్షా కేంద్రాలను మారుస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేంద్ర కట్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో చూడవచ్చు అని ఆ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, కాలేజీ యాజమాన్యం దీనిని గ్రహించాలని తెలిపారు.

## గ్రూప్1 పరీక్ష నిర్వాహణలో విఫల మైన ప్రభుత్వం

బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గాలి పెల్లి మహేష్ ఆరోపించారు. గ్రూప్1పరీక్ష నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మహేష్ ఆరోపించారు.ఆదివారం మహేష్ బుగ్గారం లో విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన గ్రూప్ 1 నోటిఫికేషన్ పైన అప్పట్లో ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి చిక్కడపల్లి లైబ్రరీలో కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చిన తరవాత 29 జీవో రద్దు చేస్తామని విద్యార్థులకు ఇచ్చిన హామీ ఏమైందన్నారు.అట్టి జీవోను రద్దు చేయకుండ నిర్వహించి ఓసి లకు 50శాతం మేలు చెకూరని ఆయన విమర్శించారు. హైదరాబాద్ కోఠిలోని ఉమెన్స్ కాలేజీలో ప్రిలిమ్స్ కు మ్యాన్త సెంటర్ కు అందరికి అవకాశం ఇచ్చి మెయిన్స్ పరీక్షకు అబ్బాయిలకు కేటాయిం చకుండా కేవలం అమ్మాయిలకు మాత్రమే కేటాయించి వారి నుండి కోట్లలో రూపాయాలు దండుకొని ఈ ఒక్క సెంటర్ నుండే 62 మంది అమ్మాయిలు మెయిన్స్‌కు అర్హత సాధించడంలో అంతర్యామేమిటని ప్రశ్నిం చారు.దీంతో విద్యార్థులు రోడ్డ పై కి వచ్చి ధర్నాకు దిగే పరిస్థితి నెలకొం దన్నారు.

## అన్నదాతల కష్టాలు అంతా ఇంతా కాదు మాగోడు పట్టించుకోరా సారు....!

నల్లబెల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

గత నెల రోజుల నుండి తమ పంటలను కాపాడుకునేందుకు యూరియా తో పాటు డిఏపి బస్తాలు ఉపయోగించుకుందామని ఆ బస్తాలను కొనుగోలు చేసేందుకు వెళ్లిన అన్నదాతలకు అడుగు అడుగున ఆటంకాలే కష్టాలే ఉన్నాయని అన్నదాతలు యూరియా బస్తాల కోసం ఎదురుచూస్తూ క్యూలైన్లో నిలబడిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది.. ఆరు కాలం కష్టపడి పంట పండించి అందరికీ అన్నం పెట్టే మా అన్నదాతల కష్టాలు అంతా ఇంతా కాదయ్యా అంటూ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య తీరేది ఎప్పుడు మాకు అవసరం ఉన్నంత యూరియా బస్తా అందేది ఎప్పుడు అని అటు సంబంధిత అధికారులను ఇటు ప్రభుత్వాన్ని రైతులు నిలదీస్తున్నారు. సంబంధిత వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఈ సమస్యను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతన్నలకు యూరియాతోపాటు డీఏపీ బస్తాలను ఎలాంటి ఆటంకం ఇబ్బంది లేకుండా అందజేయాలని మండల రైతులు కోరుతున్నారు. మండల కేంద్రంలో ఆదివారం వేకువజామునుండే





స్థానిక రైతు వేదిక భవనం ముందు రైతులు క్యూ లైన్ లో నిలబడి వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన టోకెన్లు తీసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం యూరియా బస్తా కోసం మళ్లీ మన గ్రోమోర్ సెంటర్ తో పాటు ఇతర ఎరువుల షాపుల వద్ద సుమారు మూడు గంటలు క్యూ లైన్ లో నిలబడి యూరియా బస్తాలు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోయారు. వ్యవసాయం పనుల మీదనే ఆధారపడిన మా రైతన్నలకు యూరియా బస్తాల కోసం రోజుల తరబడి ఎరువుల షాపుల చుట్టూ తిరగడం గంటల కొద్ది క్యూ లైన్ లో నిలబడి ఇబ్బందిని ఎదుర్కోవడం బాధాకరమన్నారు. ఈ సమస్య పరిష్కారం అయ్యేది ఎప్పుడు మా రైతన్నలు సజావుగా వ్యవసాయం చేసుకునేది ఎప్పుడు అని అటు ప్రభుత్వాన్ని ఇటు వ్యవసాయ శాఖ అధికారులను ప్రశ్నిస్తున్నారు. మరోపక్క క్యూ లైన్ లో పోలీసుల పహారా మధ్య యూరియా బస్తాలు కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొనడం విచారకరమని అన్నదాతలు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంతోపాటు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి రైతులకు సాగుకు అవసరమయ్యేంత యూరియా డిఏపి బస్తాలను అందుబాటులో ఉంచి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని రైతన్నల కోరారు.

## తెలంగాణ సాయుధ పోరాట సర్వ హక్కులు సిపిఐ కే

నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సర్వ హక్కులు సిపిఐ పార్టీకే దక్కుతాయని, దానికి పేటెంట్ తామేనని, ఎర్రజెండా నీడలోనే సాయుధ పోరాటం జరిగిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఆదివారం నర్సంపేట లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి, అక్కడనుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరిపి అనంతరం జరిగిన సభకు సిపిఐ నర్సంపేట మండల కార్యదర్శి అయిత యాకయ్య అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శితక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ. లేదని, నైజాం మూకలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్రమహాసభ ఏర్పడి విరోచిత పోరాటాలు చేస్తూ 10లక్షల ఎకరాల భూముల్ని ప్రజలకు పంచడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇంతటి ఘన పోరాటం జరగలేదని, ఇంత పెద్దమొత్తంలో భూముల పంపిణీ జరగలేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం




రాలేదని, తెలంగాణతో పాటు కర్ణాటకలోని మూడు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాలతో కలిసి తెలంగాణ హైదరాబాద్ సంస్థానం ఉండేదన్నారు. నాడు నైజాం నవాబు చేతిలో ఉండగా ప్రత్యేక దేశంగా ప్రకటించుకునే ప్రయత్నం జరిగిందన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయాబుల్లాఖాన్ వంటి అనేక మంది పోరాటం ఫలితంగా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందువులుకు వ్యతిరేకంగా జరిగిందని బిజెపి దొంగ మాటలు మాట్లాడుతుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాగాన్ లాంటి వారు ముస్లింలే కదా అని అన్నారు. అసలు బిజెపి ఆనవాళ్లు అప్పుడేమైనా ఉన్నాయా అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర లిఖించాలని డిమాండ్ చేశారు. పాలకుల తీరు మారనందున సామాజిక, ప్రజా తెలంగాణ కోసం మరో పోరాటానికి యువత సిద్ధంగా ఉండాలని, హిందు, ముస్లింతగాదాలు పెట్టే వికృత ఆగడాలను ఎదిరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి ఎస్ కె బాష్ మియా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంజాల రమేష్,నాయకులు మియాపురం గోవర్ధన్,పాలక కవిత,పిట్టల సతీష్ గడ్డం, నాగరాజు,ఇల్లందుల సాంబయ్య,అక్కపెల్లి రమేష్, గుంపల మునీశ్వరుడు,గడ్డం యాకయ్య,దండుగుల అశోక్,వడ్లకొండ యశోద, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల నర్సంపేట శాఖ ఎన్నిక



నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉదగ్యో గుల నర్సంపేట శాఖ ఎన్నికలు ఆదివారం సిటిజెన్స్ క్లబ్లో నిర్వహించారు. ఈ కమిటి మూడు సంవత్సరాలు పదవీలో కొనసాగనున్నారు. అధ్యక్షులు. గండి లింగయ్య గౌడ్, కార్యదర్శిగా కోడం ఈశ్వరమూర్తి,ఆర్థిక కార్యదర్శి కుచన శ్రీనివాస్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ మాచర్ల ఐలుమల్లు గౌడ్, ఉపాధ్యక్షులుగా రామగోని సుధాకర్ గౌడ్, వీరగోని సక్కుభాయ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మేరుగు లక్ష్మణ్, బాబుసంయుక్త కార్యదర్శి కొలిశెట్టి పూర్ణ చందర్ రావు, ప్రచురణ కార్యదర్శి సట్ల వీరయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు కుసుమ భద్రజ్యిల్లా కౌన్సిలర్స్ నాడెం సాంబయ్య, కందుకూరి జనార్ధన్ గౌడ్, బోట్ల కేదారి, ఎలక్షన్ అధికారి గటిక మల్లయ్య, పరిశీలకులు కుసుమ భద్రయ్య,సత్యనారాయణ పాల్గొన్నారు.

## కురుమ కుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

నల్లబెల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

బీరప్ప కురుమ కుల సంక్షేమ సంఘం నల్లబెల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం డివిజన్ సహాయ కార్యదర్శి కంచు రాజు పేర్కొన్నారు. ఆదివారం కురుమ సంక్షేమ సంఘం ప్రత్యేక సమావేశాన్ని గౌరవాధ్యక్షుడు గోవిందు రంజిత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కంచు రాజు మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనకబడిన గొల్ల కురుమలకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి అందించాలని ఆయన కోరారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడిగా అమ్మ ఓదెలు. ఉపాధ్యక్షులు చిట్టె తిరుపతి. ప్రధాన కార్యదర్శి బండారి రాహుల్. కోశాధికారి కంచు ప్రశాంత్ తోపాటు ముఖ్య సలహాదారులుగా గోవిందు రవి. దయ్యాల పవన్. గోవిందు.కుమార్. కొమ్ము అనిల్. కుండె శ్రీను. దయ్యాల సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నిక డివిజన్ కమిటీ పిలుపుమేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సలహాదారు అమ్మ ఓదెలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నల్లబెల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

నల్లబెల్లి గ్రామ గౌడ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు సుద్దాల ఆనందం పేర్కొన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేసి కుల సంఘం ఎన్నికలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అధ్యక్షునిగా సట్ల రమేష్ గౌడ్. ఉపాధ్యక్షులుగా కోటగిరి లక్ష్మణ్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా తడక రమేష్ గౌడ్ ( భీమ్ ) కోశాధికారిగా నాగపురి రమేష్ గౌడ్ కార్యవర్గ సభ్యులుగా గాదగోని శ్రీధర్ గౌడ్ నాతి రాజేందర్ గౌడ్.పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్( కోటి) నాతి వినయ్ గౌడ్ దిండు దేవేందర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. తమపై నమ్మకంతో అధ్యక్ష తోపాటు ఇతర పదవులకు సహకరించిన గౌడ కుటుంబ సభ్యులకు నూతన కమిటీ కృతజ్ఞతలు తెలియజేశారు. కుల సంఘాన్ని తన వంతు కర్తవ్యం గా అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి పదంలోకి తీసుకురావడానికి తన తనవంతుగా కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు సట్ల రమేష్ గౌడ్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ గౌడ కులస్తులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాధవనగర్ కాలనీలో రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే హామి



చెన్నారావుపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామి ఇచ్చినట్లు మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్కుమార్లు తెలిపారు. ఆదివారం కాలనీ వాసులు ఎమ్మెల్యే మాధవరెడ్డిని కలిసి కాలనీ అభివృద్ధి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కాగా కాలనీ వాసుల విన్నపంతో ఎమ్మెల్యే స్పందించడం జరిగిందన్నారు. వచ్చే బతుకమ్మ పండుగకు అంతర్గత సీసీ రోడ్లు ఏర్పాటు చేయిస్తామన్నారన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. చెప్పగానే స్పందించిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు, పోతరాజు నర్సయ్య, మగ్గిడి సాంబయ్య, టేకుల సాయిబాబా, దాసరి సాంబయ్య, గడికొప్పుల సాం పయ్య, దాసరి రాజు, కాలెపాక ఎల్లస్వామి, రూపిక సుమన్, బాబు ఉన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా పీఆర్ ముదిరాజ్ సేవా సమితి

నర్సంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

నిరుపేద కుటుంబాలకు పిఆర్ ముదిరాజ్ సేవా సమితి ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎంపీఎస్, ఎన్ఎంఆర్ వరంగల్ జిల్లా బాధ్యులు తాళ్ళ రవీందర్ముదిరాజ్ అన్నారు. ఆదివారం నర్సంపేట మండలంలోని రాజేశ్వరరావుపల్లె గ్రామానికి చెందిన బాషబోయిన లక్ష్మీముదిరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించి 21200 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగారపు రామకృష్ణముదిరాజ్, పులి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 64 రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు బందు సాయిలు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త** గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న హాస్టల్ వర్కర్స్ డైలీ వేగే కార్మికులను పర్మినెంట్ చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఈ నెల సెప్టెంబర్ 12 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు. వారి న్యాయమైన డిమాండ్లకు సీఐటీయూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బందు సాయిలు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేది కాంటినెంట్ పార్ట్ టైం వర్కర్లు గత 30 సంవత్సరాలకు పైగా జిల్లా కలెక్టర్ వ్యక్తి ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారు. కానీ ఇప్పుడు 2021 జూన్ 15వ తేదీన టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 64 ప్రకారం వేతనాలు చెల్లించాలని మోలిక ఆదేశాలు ఈ ప్రభుత్వం ఇచ్చింది. దీని ఫలితంగా వేతనాలు బాగా తగ్గుతున్నాయి కావున జీవో నెంబర్ 64 ను అమలును వెంటనే నిలిపివేయాలని ఇప్పుడు చెల్లిస్తున్న విధంగానే జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్కులర్ గెజిట్ ప్రకారంగా యధావిధిగా వేతనాలు చెల్లించాలని కోరుతున్నాము. జీవో నెంబరు 212ను అనుసరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల సర్వీసు ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని, మిగతా వారందరికీ నల్గొండ జిల్లాలో కొంతమందికి ఇస్తున్న విధంగా టైం స్కేల్ ఇవ్వాలని, అవును సోర్సింగ్ విధానము అమలు చేయకూడదని కోరుతున్నాను. జీవో నెంబర్ 60 ప్రకారంగా వేతనాలు ఇస్తే గతంలో తీసుకున్న వేతనాలు 26,800 అయితే జీవో నెంబర్ 64 ప్రకారం గా 11700కు తగ్గిపోతుంది. వారిగా కార్మికుల వేతనాలు తగ్గిపోయే అవకాశం ఉంది. గత సమ్మె కాలం నాటి వేతనాలు చెల్లించాలి. కొత్త మెనూ వల్ల పెరిగిన పని భారాన్ని కనుగొనగా కార్మికుల సంఖ్యను పెంచాలి. పూర్తి కాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనం చెల్లించాలి. మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు డైలీ వేది వర్కర్లుగా నియమించాలి. విద్యార్థులతో పాటు కార్మికుల కూడా రెండు జతల యూనిఫార్మ్స్ మరియు ఐడి కార్డులు ఇవ్వాలి. 12 నెలలకు వేతనాలు దసరా సెలవులు సంక్రాంతి సెలవులు వేసవి సెలవులు కూడా ఇవ్వాలి. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలి మట్టి ఖర్చులు 50,000 ఇవ్వాలి. వేతనంతో కూడిన వారంతరపు సెలవులు అమలు చేయాలి. అదేవిధంగా కార్మికులకు టైమ్ స్కేలు అమలు చేయాలి. లేనియెడల సమస్య పరిష్కారం అయ్యేవరకు ఈ నిరవధిక సమ్మె కొనసాగుతుందని వారి న్యాయమైన సమ్మెకు సిఐటి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్ద తెలియజేస్తుందని ప్రభుత్వం వెంటనే ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పాఠశాల వర్కర్లు హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్ల యూనియన్ లీడర్లతో చర్చలు జరిపి వెంటనే సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమార్ రాజు, వర్కర్స్ నాయకులు లావుడియా కిషన్, బి రామ్ సింగ్, కంటి భాయ్, సరూప, విజయ, ఎర్రక్క, సరోజన, స్వామి, వెంకట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్స్ పై కలెక్టర్ దృష్టి సరించాలి

### భూపాలపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త



జిల్లా లోని ప్రభుత్వ హాస్టల్స్ లో జరుగుతున్న అవకాతవకలు పలు సంఘటనల పై జిల్లా కలెక్టర్ దృష్టి సరించడం లేదని జాతీయ మానవ హక్కుల కమిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య పేర్కొన్నారు. ఆదివారం జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు తాటికంటి రవి కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా తొట రాజయ్య ముఖ్య అతిది గా విచ్చేసి మాట్లాడారు. జిల్లా లోని ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఇతరాత్ర హాస్టల్ పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించడం లేదని హాస్టల్ లో పిల్లలు ఫుడ్ పాయిజన్ తో బాధ పడటం, విధ్యుత్ షాక్ కు గురికావడం, అదేవిధంగా అన్య మత బోధనాలకు హాస్టల్ విద్యార్థులు బలి అవుతున్న కూడా ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం బాధాకరం.ఈ జిల్లా లలో ప్రభుత్వ యంత్రంగం నిమ్మకు నీరేత్తి నట్టు వ్యవహరించడం, హాస్టల్ లో పూర్తి స్థాయి లో వార్డెన్స్ లేకపోవడం ఇంచార్జ్ లుగా ఉన్న వార్డెన్స్ అధికారులను తప్పు ద్రోవ పట్టిస్తూ స్వంత కార్యాకలపాలు చేసుకోవడం సరియినా పద్ధతి కాదన్నారు. జిల్లా లోని ప్రతి ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ తో పాటు సిబ్బందిని పూర్తిస్థాయిలోప్రక్షాళన చేయాలనీ కొరారు.లేని పక్షంలో జాతీయ మానవ హక్కుల కమిటి ఆధ్వర్యంలో పిల్లల ఆరోగ్యం గా మానసికంగా వేదనకు గురి చేస్తున్న ప్రతి ఒక్క అధికారిని కోర్టు మెట్లు ఎక్కిస్తామని వారు హేచ్చరించారు. జాతీయ మానవ హక్కుల కమిటి ఆధ్వర్యంలో సరియైన బుద్ది చెప్పక తప్పదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర శోషల్ మీడియా కమిటి సభ్యులు అమృత అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు సంగెం రాజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి శిలపాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఎన్నిక

### అధ్యక్షురాలుగా అల్లాడి లక్ష్మీ రాజయ్య

**కాటారం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకల పాఠశాల బాలికలు కాటారం (దామరకుంట )పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలుగా అల్లాడి లక్ష్మి= రాజయ్య ఏకగ్రీవ ఎన్ని పాఠశాల ప్రిన్సిపల్ జి. వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నూతన తల్లిదండ్రుల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ గౌరవ అధ్యక్షులుగా వేల్పుల నాగరాణి చంద్రమోళి, సలహాదారుగా ఆకుదారి రాజేశ్వరిరాజేశంలను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలుగా అల్లాడి లక్ష్మి రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా అడ్డురి సౌందర్యరవి, ఉపాధ్యక్షులుగా పురుషోత్తం శోభ స్వామి, ట్రెజరర్ గా గుంటి మల్లేశ్వరిశ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగాతోగరి త్రివేణి రాజస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శైలజ చరణ్ దాష్ గా, కార్యవర్గ సభ్యులుగా ఆరుమూల కల్పన రాజు, మండల కల్పన లక్ష్మణ్, ఉమా రాజబాబు, మహేశ్వరి దుర్గయ్య, జయప్రద దేవదాస్, అరుణ శ్రీనివాస్, భవాని సతీష్, రజిత గణేష్, స్వప్న శంకర్ లను ఎన్నుకోవడం జరిగిందని



తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు అల్లాడి లక్ష్మి రాజయ్య మాట్లాడుతూ... నా ఎన్నికకు సహకరించిన ప్రతి పాఠశాల తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బేతేస్త ప్రార్ధన మందిరంలో బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ ప్రార్థనలు

### కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రా

**భూపాలపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త** భూపాలపల్లి పట్టణ కేంద్రంలో గల భేతిస్త ప్రార్థన మందిరం ఫాదర్ రాజ్వీర్ గారి చే బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ ఎన్జీవో ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. బావి భారత నిర్మాణం కావాలంటే బాల్యవివాహాలను ఆపాలని, అందుకు ప్రపంచ వ్యాప్తంగా 39 దేశాలు బాల్యవివాహాల నిర్మూలన కోసం సెప్టెంబర్ 13 నుండి 14 తేదీలలో మత గురువులచే, హిందూ ఆలయ ప్రోహితులచే, ప్రధాన మజీద్ మోలానాలచే, బాల్యవివాహాలను చేయమని చేయనివ్వమని బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం శిక్షార్హులు అవతారని తస్మాత్ జాగ్రత్త అంటూ తెలపడం జరిగింది. అనంతరం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ మరియు పలువురు మత పెద్దలు సోషల్ మోబ్లైజర్ సామల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.







# మొక్కలు నాటిన సింగరేణి సీ అండ్ ఎండి, ఎమ్మెల్యే

### భూపాలపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త



భూపాలపల్లిలోని మిలీనియం క్వార్టర్స్ వెనక వైపు ఉన్న సింగరేణి కొత్త నర్సరీ మైదానంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి భూపాలపల్లి ఏరియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సింగరేణి సీ అండ్ ఎండీ బలరాం పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు సింగరేణి సీ అండ్ ఎండీ బలరాం మొక్క నాటి నీరు పోశారు. అనంతరం ప్రకృతి ప్రేమికుడైన సింగరేణి సీ అండ్ ఎండీ బలరాం గారు 370 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా బలరాంను ఎమ్మెల్యే అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటివరకు 20వేల కు పైగా మొక్కలు నాటిన తొలి సివిల్ సర్వీసెస్ ఆఫీసర్గా సింగరేణి సీ అండ్ ఎండి బలరాం రికార్డ్ సృష్టించారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు..

### యూత్ కాంగ్రెస్ నాయకుడు మంద జనార్దన్ కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు



**మహాముత్తారం, సెప్టెంబర్ 14, ప్రభాత వార్త** మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామపంచాయతీ నుంచి ఉట్లపల్లి రోడ్డుకు ఇరువైపులా అటు ఇటు ఉన్న పిచ్చి మొక్కలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మంద జనార్దన్ తన సొంత ఖర్చులతో రోడ్డుకు ఇరు ఇరు వైపులా ఉన్న పిచ్చి మొక్కలను ట్రాక్టర్ సహాయం తో తొలగించారు. గ్రామస్తులు రోడ్డు వెంట ప్రయాణం చేయాలంటే ఇబ్బంది పడేవారని పోలారంఉట్లపల్లి మధ్య పందుల బెడుద అధికంగా ఉండంతో ప్రయాణికులకు ఇబ్బంది పడకుండా తొలగించినట్లు అయన తెలిపారు. దీనితో సంబంధిత ప్రజానీకం మంద జనార్ధన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు.



# ఏజెన్సీ రైతులకు పోడుభూముల ఆధారంగా యూరియా పంపిణీ

## -ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్14,ప్రభాతవార్త: జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లోని రైతులకు వారు సాగుచేస్తున్న పోడుభూముల ఆధారంగా యూరియా పంపిణీ చేయాలని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంపై బీజేపి కేంద్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ లో బిజెపి పార్టీ కనుమరుగవుతుందన్నారు. కొంతమంది వ్యక్తులు యూరియా అవసరం లేకున్నా క్యూలైన్లో నిల్చొని యూరియా బస్తాలను బ్లాక్‌లో విక్రయిస్తున్నారని మండిపడ్డారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గత కొన్నేళ్లుగా సాగుచేస్తున్న గిరిజన రైతులకు యూరియా అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడిఏ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అందరికి యూరియా అందుతుంది

## -పోలీస్‌శాఖ నుండి కృషిచేస్తాం

## -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్



బయ్యారం,సెప్టెంబర్14,ప్రభాతవార్త: జిల్లాలో పట్టాదారు పాస్‌బుక్ కలిగిన రైతులందరికి యూరియా అందేవిధంగా పోలీస్‌శాఖ నుండి కృషిచేస్తామని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. ఆదివారం బయ్యారం మండలంలోని పరిసర గ్రామాల్లో రైతువేదికల్లో యూరియా పంపిణీని ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ రైతులు యూరియా తీసుకెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో రైతు సంక్షేమం కోసం అవసరమైన యూరియా ప్రతి ప్రాంతానికి పంపిణీ జరుగుతుందన్నారు. అందుబాటులో ఉన్న స్టాక్ ప్రకారం అన్ని మండలాలకు సరఫరా జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. యూరియా కంటే మీ ప్రాణం ముఖ్యమని ద్విచక్ర వాహనాలపై బస్తాలు తీసుకెళ్లేట ప్పుడు ప్రమాదాల బారిన పడకుండా నెమ్మదిగా ప్రయాణించాలన్నారు. యూరియా పంపిణీలో రైతులు అధికారులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్, బయ్యారం సీఐ రవికు మార్, ఎస్సై తిరుపతి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ రైతులకు సజావుగా సాగుతుంది

### -గార్ల ప్రత్యేక అధికారి హరిప్రసాద్



గార్ల,సెప్టెంబర్14,ప్రభాతవార్త: మండలంలోని రైతులందరికి యూరియా పంపిణీ సజావుగా సాగుతుందని గార్ల మండల ప్రత్యేక అధికారి హరిప్రసాద్ అన్నారు. ఆదివారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులందరికి యూరియా పంపిణి జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో నాలుగు క్లస్టర్ రైతువేధికలో యూరియా పంపిణీకి ఏర్పాటు చేసి పంపిణీ చేస్తున్నామని ఇప్పటి వరకు 877మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణి చేశామన్నారు. గార్ల శేరిపురం పోచారం, ముల్కనూర్ క్లస్టర్ రైతువేదికలో వ్యవసాయ శాఖ రెవెన్యూ, పంచాయతీరాజ్ పోలీస్ శాఖల సమన్వయంతో పంపిణి జరుగుతుందన్నారు. యూరియా పంపిణీలో రైతులు అధికారులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దారు శారద, ఎంపిడిఓ మంగమ్మ, ఎస్సై రియాజ్‌పాషా, ఏవో రామారావు, ఏఈవో కిరణ్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైభవంగా దశ్ లక్షణ్ పర్వ్

### -జైనుల ఆధ్వర్యంలో మహావీరుని శోభాయాత్ర

గార్ల,సెప్టెంబర్14,ప్రభాతవార్త:



దశ్ లక్షణ్ పర్వ్ చివరి ఆదివారం రోజున జైన మతస్థుల ఆధ్వర్యంలో మండలకేంద్రంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జైన మతానికి చెందిన భక్తులు 10రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఒక్కపొద్దులు పాటించి మందిరంలో తమ ఆరాధ్యదైవమైన మహవీరుకు నిష్ఠగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు వైభవంగా అలంకరించిన ప్రత్యేక రథంపై మహవీర్ విగ్రహన్ని అలంకరించి మహిళలు గంధం, పుసుపుకుంకుం, పురుషులు తెలుపురంగు దుస్తులు ధరించి శోభాయాత్రలో పాల్గొన్నారు. శోభాయాత్రలో మహవీర్ బోధించిన సిద్ధాంతాలైన అహింస పరమో ధర్మ, ప్రపంచ మంతా శాంతితో ఉండాలని నినాదాలు చేస్తూ పాటలు, భజనలు, నృత్యాలతో పురవీదులు మారుమోగాయి. ప్రతి ఒక్కరు అహింసా మార్గంలో నడవాలని, జియో ఔర్ జీనేదో (నీవు బ్రతుకు, ఇతరులను బ్రతుకనివ్వు) పవిత్ర సందేశాలను జైన పెద్దలు సూచించారు. ఈ కార్యక్రమంలో గోదా మహవీర్ జైన్, గోదా నితిన్‌జైన్, మహేంద్ర కుమార్‌జైన్, మహేందర్‌జైన్, కాలా వినోద్‌కుమార్‌జైన్, విమల్‌కుమార్‌జైన్, గోదా వినోద్‌జైన్, కాలా నిలేష్ జైన్, నితేష్‌జైన్, విజయ్‌జైన్, ప్రవీణ్‌జైన్, సంజీవ్ జైన్, విశాల్‌జైన్, ఆనంద్‌జైన్, మనోజ్ జైన్, గోపాల్‌జైన్, ఆకాష్‌జైన్, ఆశీష్‌జైన్, విపుల్‌జైన్, ప్రణయ్ జైన్, గౌరవ్‌జైన్, చైతన్‌జైన్, బిజ్జు పాట్ని, ఉష, పుష్ప, నీతా, లీనా, మీనా, అంజూ, మహిళలు, యువత, పిల్లలు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

బయ్యారం,సెప్టెంబర్14,ప్రభాతవార్త: త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధా నంద యోగీశ్వరుల ఆశీస్సులతో ఆదివారం త్రైత సిద్ధాంత ప్రబో ధసేవా సమితి ఇందూ జ్ఞా నవేదిక జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో ఆదివారం మండలం లోని గౌరారంలో ఇంటింటా హిందూ ధర్మ ప్రచారం నిర్వహిం చారు. పూర్వం శ్రీకృష్ణాష్టమి 11రోజుల పాటు చేసేవారని చివరగా చవితి రోజున ఊరేగింపుతో ముగించేవారని ప్రబోధ సేవాసమితి సభ్యులు తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షులు, సభ్యులు కృష్ణవేణీ, రజిత, వంశీ, సుధాకర్, కృష్ణ, సుజాత, కాలయుక్తి, ఈశ్వర్, వీరస్వామి, సంయుక్త, లలిత, సుప్ప, నిరోష, వరుణ్, స్వరూప, తన్వికలు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## మొక్కజొన్న పంటను పరిశీలించిన అధికారులు



బయ్యారం,సెప్టెంబర్14,ప్రభాతవార్త: గత రెండు రోజుల క్రితం మండలంలోని గాలివాన, ఈదురుగాలుల బీభత్సానికి మండలంలోని జగత్రావుపేట, రెడ్యతండా, బీమ్లతండా, బోటితండా, కొత్తూరు, కోయగూడెం తదితర ఏజెన్సీ గ్రామాల్లో చేతికందే దశలో ఉన్న మొక్కజోన్న పంట నెలవాలిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు తహశీల్దారు నాగరాజు, ఎంపిడివో విజయలక్ష్మిలు వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. ప్రభుత్వానికి నివేదిక పంపి నష్టపరిహారం అందేవిధంగా చూస్తామని మొక్కజోన్న పంట బాధిత రైతులకు హామి ఇచ్చారు. శనివారం రాత్రి కురిసిన వర్షానికి బీమ్లతండా, కొత్తూరు రహదారి మధ్యలో కల్వర్టు కూలిపోవడంతో అటువైపు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో కూలిపోయిన కల్వర్టు ప్రాంతాన్ని సందర్శించి మరామత్తులు జరిగే విధంగా పనులు చేపట్టాలని సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా రామచంద్రాపురం గ్రామంలోని రైతు సహకార సబ్‌సెంటర్‌ను తహశీల్దారు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి అక్కడి రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, ఎస్సై తిరుపతి, వెంకటపతి, కిషన్‌నాయక్, లక్ష్మి, రమేష్, వీరన్న, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికి యూరియా పంపిణీ జరిగేలా చూడాలి

### -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

గార్ల,సెప్టెంబర్14,ప్రభాతవార్త:



మండలంలోని రైతులందరికి యూరియా పంపిణీ జరిగేలా చూడాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ముల్కనూరు రైతువేదికలో యూరియా పంపిణీ కేంద్రాన్ని ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ యూరియా పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. యూరియా పంపిణీని వేగవంతం చేయాలన్నారు. ఎస్పి వెంట సీఐ రవికుమార్, సీఐ ఉపేందర్, ఎవో రామారావు, ఎస్సై రియాజ్‌పాషా, ఏఈవో మేఘన, కిరణ్, సిఈవో సింగం వెంకటేశ్వర్లు ఉన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్14,ప్రభాతవార్త: నేడు నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లాస్థాయి అధికారులందరూ ఆయా మండలాల్లో యూరియా పంపిణి కార్యక్రమంలో నిమగ్నమై ఉండడం వలన ప్రజావాణి నిర్వహించడం లేదన్నారు. ప్రజలు గమనించి ధరఖాస్తులతో కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

## తెలంగాణకు వారసులు కమ్యూనిస్టులే

**తొర్రూర్ సెప్టెంబర్ 14 ప్రభాతవా**

తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అన్నారు. ఆదివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మండలం లోని, అమ్మాపురం, గుర్తురు గ్రామాలలో సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపాలకు పూలమాల వేసి ఘనంగా



నివాళులు అర్పించారు. అనంతరం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యాకూబ్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ లు మాట్లాడుతూ, భూస్వాములు, రజాకార్ల వెట్టిచాకిరీ నీ ఎదిరించి సామాన్య ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ రగిలించిన చైతన్యం తో రైతులు నడిపిన నాటి పోరాటం చారిత్రాత్మకమైన దని అన్నారు. నాటి పోరాటం వల్ల 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని వారు గుర్తు చేశారు. పోరాటంలో, దొడ్డి కొమరయ్య షోయబుల్లాఖాన్, పి.సుందర య్య, ముగ్ధుమ్ మోహిణుద్దీన్, మల్లు స్వరాజ్యం లాంటి వారు విరోచిత పోరాటా లు చేశారన్నారు ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా సామాజిక, కులవివక్ష కు వ్యతిరేకంగా ప్రజలు దేశ సంపదలో సమాన వాటా కొరకు కుల, మతాలకు అతీతంగా, కేంద్ర రాష్ట్ర పాలకులు ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం పోరాడాలని సూచించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఎండగడుతూనే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు సెప్టెంబర్ 17 కు వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు . .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ, మండల నాయకులు , దొనుక దర్గయ్య, మార్క సాంబయ్య, గుద్దేటి సాయిమల్లు, కొత్త వెంకట్ రెడ్డి, కొమ్మన బోయిన యాకయ్య, సారయ్య, సోమయ్య, ఎండి మై పాషా, సుధాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో కమిషనర్ నిరక్ష్యం వీడాలి

**తొర్రూరు సెప్టెంబర్ 14 ప్రభాతవా**

పట్టణ సమస్యల పరిష్కారంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ నిరక్ష ్యం వీడాలని



వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా కన్వీనర్ వింజమూరి సుధాకర్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పట్టణ కేంద్రంలోని అమ్మాపురం రోడ్డులో గత 20 రోజుల నుంచి నల్లా నీళ్ల రాక ఇబ్బంది పడుతున్నారని, తెలిపారు. ఇట్టి సమస్యను మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం లేదని తెలిపారు ప్రజలు మున్సిపాలిటీకి పన్నులు చెల్లిస్తున్నారని, పన్నులు చెల్లించిన పట్టణ ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మున్సిపాలిటీ అధికారులపై ఉందన్నారు. . ఈ విషయంపై తాను స్వయంగా కమిషనర్ కు ఫోన్ చేసి మాట్లాడినప్పటికీ... తాను సిబ్బంది వెంట ఉండి చేయించుకోవాలని నిరక్ష ్యపు సమాధానం ఇచ్చారన్నారు. అమ్మాపురం రోడ్డులో డ్రైనేజీల నిర్వహణ సరిగా లేక మురుగు రోడ్లపై ప్రవహిస్తుందని, మురుగునీరు వెళ్లే దారి లేకపోవడంతో స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. అక్రమ కట్టడాలు వెలుస్తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మున్సిపాలిటీ అధికారుల నిరక్ష ్య ధోరణిపై సీఎం రేవంత్ రెడ్డి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు...

**తొర్రూరు సెప్టెంబర్ 14 ప్రభాతవా**

త్తొర్రూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య కుమారుడు డాక్టర్ రోహిత్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం తొర్రూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో అల్పాహారం వితరణ,




ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ పౌడర్ 50 డబ్బాలు, అల్పహార వితరణ చేసి పండ్లు పంపిణీ చేశారు. షుగర్ బిపి టెస్టులు చేసి, గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మేచరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సౌండ్ సిస్టం, బొడ్లాడ గ్రామంలో 20 మంది పేద మహిళలకు చీరలు, గ్రామపంచాయతీ సిబ్బందికి టవల్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్, ఆర్ సి దామెర సరేష్, జెర్సీ చిదిరాల నవీన్, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, మున్నూరు కోటయ్య, పెద్దవంగర క్లబ్ మాజీ అధ్యక్షుడు ఎదునూరి శ్రీనివాస్, డాక్టర్ శంకర్, డాక్టర్ మిరాజ్, డాక్టర్ ప్రియాంక, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసమర్థ పాలనతో రైతాంగానికి యూరియా కొరత

**తొర్రూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవా**

త్తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధ పాలనతో నే రైతులకు యూరియా కొరత



ఏర్పడిందని తొర్రూర్ అర్బన్ బిజెపి మండల అధ్యక్షుడు ఫైండ్ల రాజేష్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతకు మోడీ ప్రభుత్వం కారణమని కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం విడ్డూరమని, మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి సరిపోయే విధంగా యూరియాను పంపించినప్పటికి, యూరియా ని కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మార్కెట్ కు అమ్ముకోవడం జరిగిందని విమర్శించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అండదండలతో మండల స్థాయి నాయకులందరూ ఆగ్రోస్ కేంద్రాలను నిర్వహించే వారిని బెదిరించి వారి అవసరానికి మించి యూరియాను తీసుకెళ్తున్నారని వాపోయారు. రైతులకు వచ్చే ఎరువుల మీద సబ్సిడీ కేంద్ర కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని దేశ రైతుల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు.

## లెఫ్ట్ ఓవర్ పోస్టులకు కౌన్సిలింగ్ నిర్వహించాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

గత మాసంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల ప్రమోషన్లు గెజిటెడ్ హెడ్ మాస్టర్ జి హెచ్ఎం, అన్ని సబ్జెక్ట్స్ స్కూల్ అసిస్టెంట్ ఎస్.ఏ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎల్.ఎఫ్.ఎల్.హెచ్. ఎం పదోన్నతుల వల్ల దాదాపు అన్ని పాఠ శాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరిందని, అయితే వివిధ కారణాల వల్ల జి హెచ్ఎం, ఎస్.ఏ, ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం లుగా కొందరు అనివార్య కారణాల వలన నాట్ విల్లింగ్ ఇచ్చినందున ఖాళీలు మిగిలిపో యాయని కాబట్టే ఈ దసరా సెలవులలో అట్టి ఖాళీలకు కౌన్సిలింగ్ నిర్వ హించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టి, జి, యు, యస్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ లు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.




## లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

**నెల్లికుదురు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

ఈ నెల 19న హైద్రాబాద్‌లో నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవ సభకు అన్ని పార్టీలు సహాకరించి, విజయవంతం చేయాలని ఎల్ఎచ్‌పిఎస్ మండల వర్కింగ్ అద్యక్షులు దేవేందర్‌నాయక్, నాయకులు గుగులోతు యాకుబ్



నాయక్ (లక్కీ) తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ. ..లంబాడీలను ఎస్టీ జాబితానుండి తొలగించాలని చేస్తున్న కుట్రను విచ్చిన్నం చేసి, లంబాడీలను ఎస్టీ జాబితాలోనే కొనసాగించేలా లంబాడీలు ఐఖ్యంగా పోరాడాల్సిన సమయం అసన్నమైందన్నారు. లంబాడీలు ఏపార్టీలో ఉన్నప్పటికి పార్టీలను పక్కనబెట్టి లంబాడీల ఉనికి కాపాడుకునేందుగా మండలం నుండి దాదాపు 2వేల మందిని హైద్రాబాద్ ఇందిరాపార్కు సభకు తరలించేలా, స్వచ్చందంగా లంబాడీలు తరలివచ్చేలా తండాతండాన అవగాహాణ కల్పించి బారీ సంఖ్యలో తరలిస్తామన్నారు. గ్రామాలకు దూరంగా అడవిలో అడవిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న అడవిబిడ్డలైన లంబాడీలే నిజమైన ఎస్టీలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎచ్‌పిఎస్ రాష్ట్ర అద్యక్షులు నారాయణ నాయక్, శంకర్‌నాయక్, లక్ష్మన్ నాయక్, బిక్కునాయక్, కిషన్ నాయక్, అశోక్ నాయక్, శ్రీరాములు నాయక్, రాజు నాయక్, నర్సింహానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం మధ్యలో వదిలేశారని రోడ్డుగుంతలను నీరసిస్తూ నిరసన

**నెల్లికుదురు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

రోడ్డు నిర్మాణం పూర్తి చేయకుండా మధ్యలో వదిలేశారని, రోడ్డు గుంతలను నీరసిస్తూ ఆదివారం మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో ఆటో యూనియన్‌తోపాటు గ్రామప్రజలు రోడ్డుపై బైటాయించి నిరసన కార్యక్రమం నిర్వహించి, రోడ్డు మరమత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలోని కాచికల్ గ్రామం నుండి మేచరాజుపల్లి గ్రామం వరకు పాతరోడ్డు స్దానంలో నూతనంగా మంజూరైన రోడ్డు పనులను ప్రారంబించి మధ్యలో వదిలేయడంతో, ప్రస్తుతం వర్షాకాలం రీత్య రోడ్డుగుంతల్లో నీరు నిల్వ ఉండి వాహానాలకు ఇబ్బందిగా మారిందని, చివరకు గ్రామంలోని ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అసవరపడ్తే కనీసం అంబులెన్సు వాహానం కూడ వచ్చే పరిస్దితిలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్దానిక ఎమ్మెల్యే డా.మరళీనాయక్ రోడ్డు విషయాన్ని పట్టించుకుని తక్షణమే రోడ్డు మరమత్తులు పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. కాగ రోడ్డుపై నిరసన తెల్పుతున్న విషయం తెల్సుకున్న పోలీసులు హుటాహుటీని స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు సంఘటన స్దలానికి చేరుకుని సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్ధామని సర్దిచెప్పడంతో నిరసనను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్‌తోపాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కొండమడుగులో అంబేద్కర్ 13 జ్ఞానమాల కార్యక్రమం

*బీబీనగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

:మండలంలోని కొండమడుగు గ్రామంలో గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కాడిగళ్ళ బాబురావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 13వ జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఉప సర్పంచ్ కనకబోయిన గోపాల్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి ,మాజీ ఎంపిటిసి దేశం ముత్యాలు గౌడ్, ఎంఆర్పీఎస్ బీబీనగర్ మండలం మాజీ అధ్యక్షులు చిన్నగల్ల అశోక్ ,దేవస్థాన కమిటీ మాజీ (ఛైర్మన్ బుశపాక మల్లెశ్, దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షులు మంద శ్రీశైలం,మాజీ వార్డు సభ్యులు కడెం పాండురంగం, గ్రామ పెద్దలు ఎర్కలి బిక్షపతి గౌడ్, పెంటబోయిన పెంటయ్య, ప్రజా నాయకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్, పొన్న మహేష్,పద్మ వెంకటేష్ ఎంఆర్పీఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మంద అశోక్,గోపి లక్ష్మణ్, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు మంద ఉప్పలయ్య, చిన్నగల్ల లక్ష్మీ    ్మ నారాయణ , కాడిగల్ల భూపాల్,మంద మాధవవులు, ఎంఆర్పీఎస్ నాయకులు మంద భాస్కర్, శివగల్ల రాజు, శివగల్ల ధన్ రాజు మోల్గరం భరత్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి ఆధునీకరణకు తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**బెల్లంకొండ వెంకటేశ్వర్లు కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి**

*రామన్నపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*



రాష్ట్రంలో కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న 5 లక్షల కుటుంబాల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత వృత్తిలో ఉపాధి ఆధునికరణకు 5 వేల కోట్లు కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల మూడవ మహా సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.తరతరాల నుండి కల్లుగీత వృత్తి చేస్తూ ప్రభుత్వానికి వేలాది కోట్ల రూపాయల పన్నులు చెల్లిస్తున్నా కానీ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. అతి ప్రమాదకరమైన కల్లుగీత వృత్తి చేస్తున్న గీత కార్మికులందరికీ ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా ప్రమాదాలు నివారించుటకు సేఫ్టీ కిట్లు అందించాలని కోరారు.స్వయం ఉపాధి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు.ప్రభుత్వ లిక్కర్ పాలసీ వలన రోజు రోజుకి వృత్తి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం లిక్కర్, బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారిస్తూ గీత కార్మికుల వృత్తిని, ఉపాధిని దెబ్బతీస్తుందని తెలిపారు.ప్రతీ సొసైటీకి 5 ఎకరాల భూమిని కేటాయిస్తూ, కల్లు అమ్మకాల కోసం మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. భువనగిరి జిల్లా నందనంలో నీరా తాటి,ఈత ఉత్పత్తుల పరిశ్రమను త్వరగా ప్రారంభించి యువతి, యువకులకు, కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించాలని, కల్లుగీత వృత్తి చేస్తున్న ప్రతి ఒక్కరికి మోటార్ బైక్ లు ఇవ్వాలని, కల్లుగీత వృత్తిదారులకు గీతన్న బంధు పేరుతో 10 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ ఐదు వేలకు పెంచాలని, మెడికల్ బోర్డు నిబంధన తొలగించాలని, అర్హులైన వారందరికీ సభ్యత్వం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు . కాంగ్రెస్ ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రధాని బోల్ల గాని జయరాములు మాట్లాడుతూ సొసైటీ కి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని ,బెల్టు షాపులను నిరోధించాలని, సొసైటీలో కమిటీ భవనాలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియోను తక్షణమే విడుదల చేయాలన్నారు, కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని, కుటీర పరిశ్రమకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈమహాసభలో రాష్ట్ర నాయకులు రాగిరి కృష్ణయ్య, గాజుల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బావుండ్లపల్లి బాలరాజు ,జిల్లా నాయకులుఎర్ర రవీందర్, కూ నురు మల్లేశం, ప్రముఖ పారిశ్రామికవేత్త కునూరు సాయి, మండల నాయకులు మునుకుంట్ల లెనిన్, తాళ్లపల్లి జితేందర్ తూర్పునూరు శ్రీనివాస్, బైరు రామకృష్ణ, ఆకిటి శ్రీను, పబ్బతి జాంగిర్, గంగదేవి అంజయ్య, పబ్బతి అంజనేయులు, కొమ్మగోని అశోక్ గౌడ్, పలసం కనకయ్య, ఎర్ర కాటమయ్య, తాటిపాముల నవీన్, అంతటి దశరథ ,లగ్గొని యాదయ్య, ఎర్ర వెంకటేశం, బైరు శంకరయ్య, పందుల శ్రీను, తాటిపాముల లింగయ్య, గంగాదేవి జమ్మయ్య, గంగాదేవి అంజయ్య, గంగాపురం కాటమయ్య, బొడిగె ఆంజనేయులు , గుండాల యాదయ్య ,తాళ్లపల్లి దుర్గయ్య ,కంభంపాటి శ్రీకాంత్, కప్పల రాజయ్య, కొన్ని అశోకు, పలసం కిష్టయ్య, కొన్ని అంజయ్య, గడ్డమీది సత్తయ్య,నాతి రమేష్తదితరులు పాల్గొన్నారు

## మంగళ్ళ మైసమ్మ ఆలయం వద్ద ఆడపడుచుల అన్న ప్రసాద వితరణ




*బీబీనగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలోగల శ్రీ మంగళ్ళ మైసమ్మ దేవాలయం వద్ద గ్రామానికి చెందిన గౌడ సామాజివర్గానికి చెందిన ఆడపడుచులందరూ కలిసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీస బాలమణి, రంగ పద్మ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, మంగమ్మ, రాణి, సబితా, అంజమ్మ, విజయలక్ష్మి    ్మ, బుజ్జి, సబిత, భవాని, అనిత, మోనిక, రాణమ్మ, స్వప్న, రాణి, అపూర్వ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్‌లో ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీపై వర్క్‌షాప్

*బీబీనగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :*

బీబీనగర్ ఎయిమ్స్ లో వర్క్ షాప్ నిర్వహించినట్టు ఎయిమ్స్ వైద్యులు తెలిపారు. ఈ వర్క్‌షాప్ భారతదేశంలో మినిమల్లీ ఇన్వాసివ్ స్పైన్ సర్జరీ శిక్షణను ముందుకు తీసుకెళ్లడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందని రెండు రోజుల వర్ షాప్ వెన్నెముక శస్త్రచికిత్స లో ప్రముఖ నిపుణులతో పాటు ప్రముఖ జాతీయ అధ్యాపకులను ఒకచోట చేర్చి, లోతైన ఉపన్యాసాలు, ప్రత్యక్ష ప్రదర్శనలు, కాడవెరిక్ హ్యాండ్స్ ఆన్ శిక్షణను అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో యువ సర్జన్లు శిక్షణార్థులకు ఆధునిక ఎండోస్కోపిక్ పద్ధతులను నేర్చుకోవడానికి, ఇది వారి క్లినికల్ నైపుణ్యం, విద్యా జ్ఞానాన్ని పెంచుతుందన్నారు. ఎయిమ్స్ రిషికేశ్‌లోని ఆర్థోపెడిక్స్ అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ పంకజ్ కంద్వాల్, ఎయిమ్స్ ఢిల్లీలోని అదనపు ప్రొఫెసర్ డాక్టర్ వివేక్ శంకర్ వంటి ప్రఖ్యాత నిపుణులు శిక్షణా కార్యక్రమంలో పాల్గొని తమ తమ సూచనలు అందజేసారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుకుమార్ సూర, డాక్టర్ గౌరవ్ చామ్లే, డాక్టర్ కౌస్తుభ్ అహుజా, డీన్ ఆఫ్ అకడమిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అభిషేక్ అరోరా, ఆర్థోపెడిక్స్ విభాగం హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ లక్కిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, పాల్గొన్నారు.



## జిల్లాలో ప్రశాంతంగా లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

*ఖమ్మం, సెప్టెంబర్14, ప్రభాత వార్త :*

జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్‌బిజీఎన్ఆర్ కళాశాలలో ఇట్టి పరీక్షలు చేపట్టినట్లు అన్నారు.

## ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి పై కార్యచరణ రూపొందించాలి

**బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శిజక్కినగేష్**

*బీబీనగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*



ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన జాబ్ క్యాలెండర్ హామీ ప్రకారం ఆరు మాసాలలోపు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ నిరుద్యోగ భృతి కిఅవసరమయ్యే కార్యాచరణ రూపొందించాలని బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ ప్రభుత్వానికి కోరారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన విద్య వైద్య రంగాల్లో కలిపి దాదాపుగా 40 వేల పోస్టులు ఖాళీలు న్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కళాశాల యూనివర్సిటీ ఉపాధ్యాయులు అధ్యాపకులు బోధనేతర సిబ్బంది ఆస్పత్రిలో పోస్టు లు ఖాళీ ఉండటం వల్ల ఈ రంగాల్లో తీవ్ర సంక్షోభం లోకి నెట్టపడ్డాయని అన్నారు.రోజురోజుకు నిరుద్యోగ యువత వయస్సు పెరిగిపోతున్నదని, ఇంటికి వెళ్ళ లేక హైదరాబాద్ లో ఉండలేక పెండ్లిలు చేసుకోలేక చదువుపై మమకారం చంపుకోలేక సతమతమవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై తెలంగాణ నిరుద్యోగులు అగ్రహ చూపిస్తే రాష్ట్రంలో ఆ పార్టీ పత్త ఉండదని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలి డిమాండ్ చేశారు.గత కెసిఆర్ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లు పెట్టిన పరీక్షలకు ఫలితాలు ఇచ్చారు తప్ప అంతకుమించి కాంగ్రెస్ ప్రభుత్వం ఒరగ బెట్టిందేమి లేదని అన్నారు. నిరుద్యోగ యువకులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవసరం ఉంటే నిరుద్యోగులతో బస్సు యాత్ర చేయిస్తారని, నోటిఫికేషన్లపై కేసులు పెట్టిస్తారని విమర్శించారు. దొంగ హామీలు ఇచ్చి వాటిని నమ్మించడానికి ఢిల్లీ నాయకులను గల్లికి తీసుకొస్తారని, అధికారంలోకి వచ్చినాక ఉద్యోగులని అడిగితే మాత్రం కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల భర్తీ నిరుద్యోగ భృతిపై కార్యాచరణ రూపొందించి నిరుద్యోగులను ఆదుకోవాలని కోరారు.

## క్రీడాకారులకు సన్మానం

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*



:భువనగిరి శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సీనియర్ క్రీడాకారులు గోనూరు శ్రీనివాస్, గజ్జి ఐలయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ గోనూరు శ్రీనివాస్ యాదాద్రి భువనగిరి జిల్లా నుండి సివిల్ సర్వీస్ పోటీలలో పాల్గొని డిస్కస్ త్రో లో బంగారు పతకం సాధించడం, గజ్జి ఐలయ్య మోడల్ స్కూల్ లోతుకుంట వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తు వలిగొండ మండలం ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునిగా అవార్డు తీసుకున్న సందర్భంగా వారిని శాంతి స్పోర్ట్స్ సభ్యులు సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు బోదాసు పాండురంగం, ఎండి యూసుఫ్, అంబోజు అనిల్ కుమార్, మామిళ్ళ కుమార్, మాటూరి వినోద్, మాదాసు వినోద్, జెగిని నవీన్ పాల్గొన్నారు.

# కడు దుర్భర స్థితిలో చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల



-పంట పొలాన్ని తలపిస్తున్న పాఠశాల గ్రౌండ్
-బురద నీటితో అస్థవ్యస్తం
-కళగా మిగిలిని మన ఊరు మన బడి
-పట్టించుకోని నేతలు...అధికారులు...
-ఇబ్బంది పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



ప్రభాతవార్త- చెన్నారావుపేట:
విద్యార్థులు, విశాలమైన ఆట స్థలంతో ఎంతో ఆహ్లాదకరంగా ఆదర్శంగా నిలువాల్సిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల పలు సమస్యలతో కొట్టుమిట్లాడుతూ దుర్భర స్థితిలో కూరుకుపోయి రోజు రోజుకు ఉనికిని కోల్పోతున్న దుస్థితి మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. పాఠశాల ప్రస్తుత పరిస్థితిని చూసిన ఎవరైనా ఔరా ఇది పాఠశాలేనా అనే అనుమానం కలుగక మానదు ఇందుకు అలాంటి దృశ్యాలే అక్కడ కనిపిస్తున్నాయి.

బురదమయంగా పాఠశాల ఆవరణం....



చెన్నారావుపేటలో ఒకే ప్రాంగణంలో ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలు కొనసాగుతాయి. అలాంటి పాఠశాల ప్రస్తుతం దుర్భర స్థితిలో కనిపిస్తుంటుంది. వర్షపు నీరంతా లోనికి రావడంతో నీరు నిలిచి బురదమయంగా మారిపోయింది. ఎక్కడ చూసినా నీటి గుంటలే ఉన్నాయి. అంతేగాక పంట పొలాన్ని తలపించేలా ఏపుగా పెరిగిన గడ్డితో నిండిపోయింది. దీంతో లోపలికి వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు నిత్యం సమస్యలతో సతమతం అవుతున్నారు.

-అసంపూర్తిగా నిర్మాణ పనులు....

కాగా పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం గతంలో చేపట్టిన పలు నిర్మాణ పనులు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. ఓ వైపు గది నిర్మాణ పనులు బేస్మెట్ లెవల్‌లో నిలిచిపోయింది. అంతేగాక మరోపక్క త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన సోలర్ వాటర్ ప్లాంట్ నేటికి పనిచేయకుండా పాడైపోయింది. కాగా గతంలో అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద ప్రభుత్వం మరమ్మత్తు పనులకు నిధులు కేటాయిస్తే అవి పూర్తి స్థాయిలో జరుగలేదని పలువురు ఆరోపిస్తున్నారు. లక్షలాది రూపాయలతో నిర్మించిన వాటర్ ట్యాప్‌లు ఆ పరిసర ప్రాంతం పాడై పిచ్చిమొక్కలతో నిండిపోయింది. అంతేగాక ఓ వైపు ప్రహారిగోడ కూలిపోవడంతో, తాత్కాలిక తీగలు ఏర్పాటు చేసుకున్నారు.

-నాడు వెలుగొంది... నేడు దిగజారుతూ....

కాగా మండలంలోని అతిపెద్దదైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాడు విద్యార్థులు పూర్తిస్థాయిలో ఉండి ఇతర పాఠశాలకు ఆదర్శంగా వెలుగొంది ఎంతో చరిత్ర కలిగి ఉండేది. అలాంటి పాఠశాల నేడు రోజు రోజుకు దిగజారే పరిస్థితికి వచ్చిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు విద్యార్థుల సంఖ్య పురోగతి లేకపోవడం ప్రధాన సమస్యగా తెలుస్తోంది. రెండు పాఠశాలలు కలిపి వంద మంది విద్యార్థులే లేని దుస్థితి ఏర్పడిందంటున్నారు.

-పట్టించుకోని నేతలు అధికారులు....

కాగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఇంత అధ్వానంగా అగోరిస్తున్నా సంబంధిత అధికారులు కాని, ప్రజాప్రతినిధులు కాని నేతలు కాని పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అన్ని వసతులు, పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు, మెరుగైన విద్య అందుబాటులో ఉన్నా పాఠశాల ఇలా రోజు రోజుకు దిగాజరిపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి మరో రెండేళ్లు గడిస్తే పాఠశాల పూర్తిగా మూతపడే అవకాశాలు ఉంటాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వ పాఠశాల తిరిగి మెరుగైన స్థితిలో ఉండేలా చర్యలు తీసుకొని విద్యార్థులను కాపాడుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాజయ్య దిష్టిబొమ్మ దహనం

ధర్మసాగర్ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)



స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య శనివారం లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆదివారం ధర్మసాగర్ మండల కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం డాక్టర్ రాజయ్య దిష్టిబొమ్మ దహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాజకీయాల్లో నాయకులు హుందాతనంగా ప్రవర్తించాలని విమర్శలు చేయాలి కానీ అర్థవంతమైన విమర్శలు చేయాలని వ్యక్తిగత దూషణకు దిగడం సిగ్గుచేటని 20 సంవత్సరాల ఎమ్మెల్యే అనుభవం కలిగిన రాజయ్య అసహనంతో మాట్లాడడం ఆయనకు రాజకీయ భవిష్యత్తు లేదనే విషయాన్నీ స్పష్టంగా నిర్ధారిస్తుందని రాజయ్యకు ప్రజల్లో మద్దతు లేకపోవడంతో తట్టుకోలేక అసహనానికి గురై ఇద్దరు అనుచరులతో కలసి పత్రికా సమావేశాలు నిర్వహిస్తూ ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని నియోజకవర్గంలో కడియం శ్రీహరి చేసే అభివృద్ధిని తట్టుకోలేక దుర్భాషలాడుతున్నాడని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామని రాజయ్య వెంటనే కడియం శ్రీహరికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో మండలంలో ఆయనను ఎక్కడ తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. రాజయ్య ఉప ఎన్నిక వస్తుందని అనుకుంటున్నాడని ఒకవేళ వచ్చిన దానిని ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా ఏకమై సిద్ధంగా ఉన్నామని డాక్టర్ రాజయ్య బి ఆర్ ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తే డిపాజిట్ కూడా దక్కదని ఎద్దేవా చేశారు. రాజయ్య భాష మార్చుకుంటే రాజకీయంగా ఎదుగుతాడని రాజకీయాలు హుందాతరంగా చేయాలని బూతులు మాట్లాడడం తగదని ప్రజలలో ఉంటూ ప్రజలతో సేవ చేస్తూ ముందుకెళ్లాలి తాను చేసిన తప్పులను సరిదిద్దుకొని నడుచుకోవాలని సమాజం గమనిస్తుందని జయాపజయాలు వారే నిర్ణయిస్తారని ఇప్పటికైనా మంచి వాతావరణంలో రాజకీయాలు సాగించాలని అన్నారు. తదనంతరం ర్యాలీగా ధర్మసాగర్ పోలీస్ స్టేషన్లో కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందులకు గాను చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వక ఫిర్యాదును ఎస్సై కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఎర్రబెల్లి శరత్ చంద్ర ప్రసాద్ పెసరు రమేష్ తోట నాగరాజు ఎన్ ఆర్ ఐ రామ్ రెడ్డి కూనూరు రాజు మంద ఆరోగ్యం మాచర్ల ఏలియా రావుల వెంకట్ రెడ్డి ఏ ఎం సి డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్ రాజు యాదగిరి పాష మహిళా నాయకురాళ్ళు యామిని అనురాధ ఠాగూర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు గ్రహీత మేధా ఉన్నత పాఠశాల టీచర్ జి.భవాని

సెప్టెంబర్14 కాజిపేట్ మండల్(ప్రభాత వార్త)



హడుప్సా (హనమకొండ జిల్లా అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్) వాగ్దేవి పీజీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించింది. ఈ సందర్భంగా జి.భవాని టీచర్ కాజీపేట రహమత్ నగర్‌లోని మేధా ఉన్నత పాఠశాల నుండి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు, నెహ్రూ నాయక్ మండల విద్యాధికారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మేధా కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్, వి.మధుకర్ రెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో, ప్రొఫెసర్ కె.విజయ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిస్టరీ, కేయూ, వర్ధమాన్ జనార్దన్ చీఫ్ అడ్వైజర్ హడుప్సా తక్కళ్లపల్లి. బుచ్చిబాబు, అధ్యక్షుడు హడుప్సా, దామెరుప్పుల శంకర్ కోశాధికారి హడుప్సా, మాడుగుల సంతోష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సలహాదారులు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కన్వీనర్లు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## కరాటే లో పసుపు రంగు బెల్టులు సాధించిన మేధా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు

సెప్టెంబర్14 కాజిపేట్ మండల్(ప్రభాత వార్త)




కాజీపేట రహమత్ నగర్ మేధా కాన్సెప్ట్ స్కూల్ లో కియో జపాన్ షటోకాన్ కరాటే అసోసియేషన్ విద్యార్థులు12 మంది బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో పసుపు రంగు బెల్ట్ లు సాధించారు. ఈ సందర్భంగా మేధా కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్, వి.మధుకర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. కరాటే కోచ్ సీనియర్ మాస్టర్, ఐ.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పసుపు బెల్ట్ సంపాదించడానికి అంచనా వేసిన సమయం దాదాపు!!మూడు నుండి ఆరు నెల!!లప్రత్యేక శిక్షణ. అయితే, మీరు పసుపు బెల్ట్ సంపాదించడానికి ఎంత సమయం పడుతుంది అనేది శిక్షణ సమయం, మీ వైఖరి, నైపుణ్య అభివృద్ధి, మీ సెన్సై మరియు మీ డోజో వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్, టి.విశ్వనాథ్, ఎండి.అన్వర్, మాతంగి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకంలో భాగంగా స్వచ్ఛభారత్

ధర్మసాగర్ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)

:ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల గ్రామంలో పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండ (జాతీయ సేవా పథకం)ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారం రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా 2 వ రోజు ఆదివారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉదయం 15 ను నిమిషాల పాటు ధ్యానంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉనికిచర్ల ఆవరణలో ఉదయం 9 గంటల30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల30 నిమిషాల వరకు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం ప్రత్యేక ఉపన్యాసం లో భాగంగా బెస్ట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డు గ్రహీత విశ్రాంత హిందీ అధ్యాపకులు డా. శ్రవణ్ కుమార్ ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేకత, వాలంటీర్ల బాధ్యతలు, విధులను, గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం అధికారి ఈ కవిత డా. వి మమత వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

